


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 29 జూన్ 2021 సంపుటి : 02 సంచిక :338 పేజీలు : 4 వెల : రూ 3-00


## రూ.6.29 లక్షల కోట్లతో ఆర్థిక ప్యాకేజీ : నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ: దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేందుకు రూ.6.29 లక్షల కోట్ల ప్యాకేజీని కేంద్రం ప్రకటించింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ప్యాకేజీ వివరాలను సోమవారంనాడు మీడియా సమావేశంలో తెలియజేశారు. మొత్తం ప్యాకేజీలో భాగంగా రూ.23,320 కోట్ల రూపాయలను ఆసుపత్రుల్లో పీడియాట్రిక్ కేర్/పీడియాట్రిక్ పడకల కోసం కేటాయిస్తారు. నవంబర్ 2021 వరకూ పేదలకు ఉచితంగా ఆహారధాన్యాలు అందిస్తారు. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన కింద రూ.2.27 లక్షల కోట్లు ఇందుకు వెచ్చిస్తారు. పెద్ద ఎత్తున ఎల(క్టానికి మాన్యుఫాక్చరింగ్ కోసం ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాలను మరో ఏడాది పొడిగించారు. రైతులకు అదనంగా రూ.14,775 కోట్ల మేరకు ఎరువుల సబ్సిడీ ఇస్తారు. ట్రావెల్ ఆంక్షలను సరళతరం చేయగానే భారతదేశానికి వచ్చే మొదటి 5 లక్షల మంది పర్యాటకులకు వీసా ఫీజును ప్రభుత్వం రద్దు చేస్తుందని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పర్యాటక రంగానికి బాసటగా నిలిచేందుకు ట్రావెల్ ఏజెన్సీలకు రూ.10 లక్షల వరకూ రుణ సదుపాయం, టూరిస్టు గైడ్‌లకు రూ.1 లక్ష వరకూ రుణాలిస్తారు. కొత్త పథకం కింద చిన్నరుణాలు తీసుకునే వారికి రూ.1.25 లక్షల చొప్పున రుణాలు ఇస్తారు. 25 లక్షల మంది ఇందువల్ల లబ్ధి పొందుతారు. స్వల్ప వడ్డీ రేటుకు ఈ రుణాలు ఇస్తారు. ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంట్ స్కీమ్‌కు అదనంగా రూ.1.5 లక్షల కోట్లు కేటాయిన్నట్టు కేంద్ర మంత్రి ప్రకటించారు. ఎంఎస్ఎంఈ, ఇతర రంగాలకు కొలేటరల్-ఫ్రీ లోన్‌గా వీటిని ఇస్తారు. కోవిట్ బాధిత ప్రాంతాలకు రూ.1.1 లక్షల కోట్ల లోన్ గ్యారెంటీ స్కీమ్‌ను కేంద్రం ప్రకటించింది.

## కోవిడ్ థర్డ్ వేవ్‌పై పూర్తి సన్నద్ధంగా ఉండండి



### అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశం
### కోవిడ్ నియంత్రణ, నివారణ, వాక్సినేషన్‌పై సీఎం జగన్ సమీక్ష

తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్‌లో కోవిడ్ కర్ఫ్యూ నిబంధనలు సడలించారు. అయితే రాష్ట్రం మొత్తం కాకుండా కరోనా పాజిటివిటీ రేటు ఆధారంగా సడలిపులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 8 జిల్లాల్లో కర్ఫ్యూ ఆంక్షలు సడలించారు. కోవిడ్ పాజిటివిటీ రేటు 5 శాతం కన్నా తక్కువ ఉన్న 8 జిల్లాల్లో ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటల వరకూ కర్ఫ్యూ సడలింపు ఉండనుంది. రాత్రి 9 నుంచి 10 మధ్య దుకాణాలు, రెస్టారెంట్లు ఇతరత్రా మూసివేత కొనసాగుతుంది. రాత్రి 9 నుంచి ఉదయం 6 వరకూ యథావిధిగా కర్ఫ్యూ కొనసాగుతుంది. కోవిడ్ నివారణ చర్యలు, వ్యాక్సినేషన్‌పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం చేపట్టిన సమీక్షలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతపురం, కర్నూలు, గుంటూరు, విజయనగరం, విశాఖపట్నం, వైఎస్ఆర్ కడప, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీకాకుళం. తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో సాయంత్రం 6 గంటలవరకే సడలింపు ఉంటుంది. ఈజిల్లాల్లో పాజిటివిటీ రేటు 5శాతం కన్నా ఎక్కువగా ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నారు. జులై 1 నుంచి జులై 7 వరకూ తాజా నిర్ణయాలు వర్తిస్తాయి. పాజిటివిటీ రేటు పరిశీలించాక ఈ జిల్లాల్లో పూర్తి సడలింపుపై మళ్లీ నిర్ణయం తీసుకోనున్నారు. కోవిడ్ నియంత్రణ, నివారణ చర్యలను ముఖ్యమంత్రికి వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు వివరించారు. ఏపీలో ప్రస్తుతం యాక్టివ్ కేసులు 44,773 ఉన్నాయని, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు 7998 ఉన్నారన్నారు. కోవిడ్ కేర్ సెంటర్లలో చికిత్స పొందుతున్నవారు 5,655. రికవరీ రేటు 96.95 శాతం, పాజిటివిటీ రేటు 4.46 శాతం ఉందని తెలిపారు. 8 జిల్లాల్లో ప్రస్తుతం 5 శాతం కంటే తక్కువ పాజిటివిటీ రేటు నమోదయ్యిందన్నారు. గుంటూరు, శ్రీకాకుళం, నెల్లూరు, వైయస్సార్ కడప, అనంతపురం, విశాఖపట్నం, విజయనగరం, కర్నూలు జిల్లాలో 5 కంటే తక్కువ పాజిటివిటీ ఉందన్నారు. నెట్‌వర్క్ ఆస్పత్రులలో 93.62 శాతం బెడ్లు, ఆరోగ్యశ్రీ కింద రోగులకు చికిత్స అందిస్తున్నామన్నారు. 104 కాల్ సెంటర్ ద్వారా వచ్చిన కాల్స్ 868 మాత్రమేనని అధికారులు వివరించారు. థర్&థ వేవ్ సమాచారం నేపధ్యంలో తీసుకోవాల్సిన చర్యలతో కార్యాచరణను సీఎంకు వివరించిన అధికారులుథర్డ్‌వేవ్ వస్తుందన్న సమచారంతో ఇప్పటికే మూడు దఫాలుగా నిపుణులతో వెబినార్ నిర్వహించామన్న అధికారులుకొత్త వైద్యులకు కూడా ఈ వెబినార్‌లో చర్చించిన అంశాలతో అవగాహన కలిగించాలన్న సీఎంటెలీమెడిసిన్ కూడా అందుబాటులో తెస్తున్నామన్న అధికారులుకోవిడ్ బాధితు లకు మానసిక నిపుణులతో సలహాలు, సూచనలు అందిస్తున్నామన్న అధికారులు 190 మంది సైకియాట్రిస్టులు, 16 మంది క్లినికల్ సైకాలజిస్టులుతో కౌన్సిలింగ్‌సీఎంకు వివరించిన అధికారులుఐసీఎంఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం సైకలాజికల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్న అధికారులుఅవసరమైన వారికి మందులు కూడా అందిస్తున్నామని వెల్లడిదీన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించిన సీఎంఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఏమన్నారంటే... సడలింపుకోవిడ్ పాజిటివిటీ రేటు 5 శాతం కన్నా తక్కువ ఉన్న జిల్లాల్లో సడలింపు8 జిల్లాల్లో ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటలవరకూ కర్ఫ్యూ సడలింపురాత్రి 9 నుంచి 10 మధ్య దుకాణాలు, రెస్టారెంట్లు ఇతరత్రా మూసివేయాలిరాత్రి 9 నుంచి ఉదయం 6 వరకూ కొనసాగనున్న కర్ఫ్యూఉభయగోదావరి, కృష్ణా, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో సాయంత్రం 6 గంటలవరకే సడలింపు ఈ జిల్లాల్లో సాయంత్రం 6 నుంచి ఉదయం 6వరకూ కర్ఫ్యూ ఈ జిల్లాల్లో పాజిటివిటీ రేటుజులై 1 నుంచి జులై 7 వరకూ తాజా నిర్ణయాలు వర్తింపుపాజిటివిటీ రేటు పరిశీలించాక ఈజిల్లాల్లో సడలింపుపై మళ్లీ నిర్ణయం కోవిడ్ థర్డ్ వేవ్ సమాచార నేపథ్యంలో 104 ద్వారా పిల్లలకు చికిత్స24 గంటలూ అందుబాటులోకి పీడియాట్రిక్ టెలీ సేవలు150 మంది పీడియాట్రిషియన్లు టెలీ సేవలుఇది ప్రారంభించే ముందు పీడియాట్రిషియన్ల అందరికీ శిక్షణ ఇప్పించాలిదీనికోసం ఎయిమ్స్‌లాంటి అత్యుత్తమ సంస్థల నిపుణుల సేవలను వినియోగించుకోవాలిజిల్లాల్లో సంబంధిత జేసీలను కూడా 104 సేవల్లో భాగస్వామ్యం చేయాలివారి ఓనర్‌షిప్ ఉండాలి

## వారికి రూ.10 లక్షల పరిహారం ఏమైంది?: చంద్రబాబు



అమరావతి: గోరుచుట్టుపై రోకలిపోటుగా కరోనా సమయంలోనూ పన్నులు పెంచారని మాజీ సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు దారులందరికీ రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవాళ చంద్రబాబు ఆధ్యక్షతన టీడీపీ ముఖ్యనేతల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కరోనా మృతులకు చంద్రన్న బీమా ఉంటే 10 లక్షల పరిహారం వచ్చి ఉండేదన్నారు. పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేసి బకాయిలను చెల్లించాలని చెప్పారు. ఉద్యోగాల కోసం అడిగితే యువతను అరెస్ట్ చేస్తారా? అని ప్రశ్నించారు. పోలవరం నిర్వాసితులకు రూ.10 లక్షల పరిహారం ఏమైందన్నారు. అలాగే 45 ఏళ్లకే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పింఛన్ హామీ ఏమైంది? అని ప్రశ్నించారు.

## పీవీ నరసింహారావు సేవలకు తగిన గౌరవం లభించలేదు: ఉపరాష్ట్రపతి



విశాఖపట్నం: భారతదేశ మాజీ ప్రధానమంత్రి పాములపర్తి వేంకట నరసింహారావు శతజయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకత్వం వహించిన క్రాంతదర్శిగ పీవీని అభివర్ణించిన ఉపరాష్ట్రపతి, వారి నాయకత్వం, దూరదృష్టి ద్వారా ఆర్థిక సంక్షోభంలో ఉన్న దేశాన్ని అభివృద్ధి పథంలోకి మరలించారని తెలిపారు. పీవీ బహుముఖ ప్రజ్ఞాశాలి, బహుభాష కోవిదుడు అని తెలిపిన ఉపరాష్ట్రపతి వారి మాటల్లో చమత్కారం, చేతల్లో నిర్వహణా సామర్థ్యం మరువలేనివని తెలిపారు. విశాఖ పర్యటనలో ఉన్న ఉపరాష్ట్రపతి, సోమవారం సర్క్యూట్ హౌస్ జంక్షన్ వద్ద పీవీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పీవీ నరసింహారావు ప్రారంభించిన విప్లవాత్మక సంస్కరణలు గత మూడు దశాబ్దాలుగా దేశాభివృద్ధిని వేగవంతం చేసేందుకు దోహదపడ్డాయన్న ఉపరాష్ట్రపతి, వారి సంస్కరణలను మాజీ ప్రధాని వాజ్ పేయి అదే స్ఫూర్తితో అమలు చేయగా, ప్రధాని నరేంద్ర మోదీ మరింత వేగవంతం చేశారని తెలిపారు. సంస్కరణల అమలు తక్షణ అవసరమన్న ఉపరాష్ట్రపతి, ఉత్తమమైన పద్ధతులు అవలంబిస్తూ ముందుకు సాగాలని సూచించారు. దేశంలో లైసెన్స్ రాజ్ ను రద్దు చేసిన ఘనత పీవీ నరసింహారావుదేన్న ఉపరాష్ట్రపతి, భారత ఆర్థిక సరళీకరణల నిర్మాతగా వారిని అభివర్ణించారు. ముఖ్య ంగా, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యు.టి. వో)లోకి భారతదేశ ప్రవేశానికి వీలు కల్పించింది ఆయనేనని తెలిపారు. దేశ ప్రయోజనాలను సమర్థవంతంగా పరిరక్షిం చిన పీవీ, ఎంతో క్లిష్టమైన సమయంలో దేశ పాలనా పగ్గాలను చేపట్టి, వ్యూహాత్మ కంగా దేశాభివృద్ధిని గాడిలో పెట్టారని తెలిపారు. పీవీ నరసింహారావు భాషాభిమానాన్ని గుర్తు చేసుకున్న ఉపరాష్ట్రపతి, విశ్వనాథ 'వేయిపడగలువ నవలను 'సహస్రఫాణ్‌వ గా హిందీలోకి అనువదించిన విషయాన్ని ప్రస్తావించారు. అంతేగాక ప్రసిద్ధ మరాఠీ నవల 'పాన్ లక్షత్ కోన్ ఘేతోవని 'అబల జీవితంవ పేరిట తెలుగులోకి అనువదించారని తెలిపారు. బహుభాషా కోవిదుడైన పీవీ మాతృభాషలో ప్రాథమిక విద్య సాగాలని ఆకాంక్షించారన్న ఉపరాష్ట్రపతి, హైస్కూల్ స్థాయి వరకూ బోధనా మాధ్యమం మాతృభాషగా ఉండాలన్న తన ఆకాంక్షను వ్యక్తం చేశారు. 'రాజకీయ వ్యవస్థ కంటే దేశమే ఉన్నతమైనదని నమ్మిన దేశభక్తుడైన రాజనీతిజ్ఞుడువ అంటూ పీవీ గురించి మాజీ రాష్ట్రపతి కలాం పలుకులను ప్రస్తావించిన ఉపరాష్ట్రపతి, ఆయన ఈ నేలపై ఘనమైన వారసత్వాన్ని విడిచి వెళ్ళారని, యువతరం వారి నుంచి ప్రేరణ పొంది, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. పీవీ నరసింహారావు లాంటి గొప్ప నాయకుడి సేవలకు తగిన గుర్తింపు, గౌరవం లభించలేదన్న ఉపరాష్ట్రపతి, ఆయన శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని, దేశనిర్మాణంలో పీవీ కృషిని ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఏ దేశం కూడా తన సంస్కృతి, వారసత్వం మరియు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుల అపారమైన సేవలను మరచి ముందుకు సాగలేదన్న ఆయన, నరసింహారావు లాంటి మహనీయుల జీవితాలను, బోధనలను యువతరానికి తెలియజేయాలని పేర్కొన్నారు.

## ఏపీలో కొత్తగా 2,224 కరోనా కేసులు

అమరావతి: గత 24 గంటల్లో ఆంధ్రప్రదేశ్‌లో 71,758 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 2,224 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. నిన్న ఒక్కరోజే కరోనా బారిన పడి 31 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 12,630కు చేరింది. గడిచిన 24 గంటల్లో 4,714 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 18 లక్షల 24వేల 319 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది. ఏపీలో ప్రస్తుతం 42,252 యాక్టివ్ కేసులు ఉన్నాయి. రాష్ట్రంలో నేటి వరకు 2,18,04,691 కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.



## ఇచ్చిన మాట ప్రకారం నీటి వాట తీసుకుంటున్నాం: మంత్రి అనిల్



కర్నూలు: ఏపీ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నీటి వాట తీసుకుంటున్నామని జల వనరుల శాఖా మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఏ హక్కు ఉందో అదే తాము ఉపయోగించుకుంటున్నామని పేర్కొన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో 881 అడుగుల నీటిమట్టం రాక ముందే తెలంగాణ రాష్ట్ర అక్రమ కట్టడాల ద్వారా నీటిని ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. ఏపిలోని అన్ని ప్రాంతాలకు నీరు చేరాలంటే తాము కూడా ప్రాజెక్ట్, లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు సామార్థ్యాన్ని పెంచుకోవాలని తెలిపారు. 'చంద్రబాబు మతిభ్రమించినట్లే ఏబీఎన్ ఆంధ్రజ్యోతి పత్రికలకు మతి భ్రమించి ఇష్టమొచ్చినట్లు పిచ్చి రాతలు రాస్తున్నారు. నీటి విషయంలో తెలుగుదేశం పార్టీ నేతలు నోరు విప్పడం లేదు. రాయలసీమ అభివృద్ధికి దోహదపడే పోతిరెడ్డిపాడు సామర్థం లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటుపై తెలుగుదేశం నాయకులు మద్దతివ్వకుండా ప్రజలను మోసం చేస్తున్నారు. జూమ్ మీటింగ్‌లకు పరిమితమైన తెలుగుదేశం నాయకులు ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదు.

## విషం కక్కడమే ఎల్లోమీడియా ఎజెండా: సజ్జల

అమరావతి: విషం కక్కడమే ఎల్లో మీడియా ఎజెండా అంటూ ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి నిప్పులు చెరిగారు. సోమవారం ఆయన వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఉద్యోగాల భర్తీపై తప్పుడు కథనాలు రాస్తున్నారని ధ్వజమెత్తారు. నాడు-నేడు కింద విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇచ్చామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ చర్యలతో విద్యార్థుల శాతం భారీగా పెరిగిందన్నారు. విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని.. రెండేళ్లలోనే సుమారు 2 లక్షల ఉద్యోగాలు కల్పించామని సజ్జల పేర్కొన్నారు. తమ ప్రభుత్వ విజయాలు రామోజీరావుకు కనిపించవా? అని సజ్జల ప్రశ్నించారు. మధ్యాహ్న భోజనంపై చంద్రబాబు పెట్టిన ఖర్చు రూ.515 కోట్లు.. మా ప్రభుత్వం పెడుతున్న ఖర్చు రూ.1600 కోట్లు. ఒక్క స్కూల్ మూతపడదు.. ఒక్క టీచర్‌ను కూడా తొలగించంవవ అని సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.



# సంపాదకీయం

మంగళవారం 29 జూన్ 2021

## కొత్త వ్యూహాలతో చైనా....

చైనా విదేశాంగ విధానం పూర్తిగా భారత్ చుట్టూ తిరుగుతుంటోంది. ప్రపంచంలోని ఈ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాన్ని అంతర్జాతీయంగా ఒంటరి చేసేందుకు నిత్యం పావులు కదుపుతుంటోంది. ఈ దిశగా అనేక వ్యూహాలు రచిస్తుంటోంది. ఇరుగు పొరుగు దేశాలను దానికి దూరం చేసేందుకు ప్రయత్నిస్తోంటోంది. ఇందులో భాగంగా పాకిస్థాన్ ను ఇప్పటికే తన వైపునకు తిప్పుకుంది. శ్రీలంక, నేపాల్, మాల్దీవులు, భూటాన్ వంటి దేశాలను తన వైపునకు తిప్పుకునేందుకు తన వంతు ప్రయత్నం చేస్తోంది. తాజాగా బంగ్లాదేశ్ పైనా వల విసిరింది. ఈ ప్రయత్నంలో ఎంతవరకు విజయవంతమవుతుందో చూడాలి. బంగ్లాదేశ్ తో భారత్ కు అవినాభావ సంబంధం ఉంది. ఏడో దశకం ప్రారంభంలో ఆ దేశ ఆవిర్భావంలో భారత్ పోషించిన కీలకపాత్ర అంతర్జాతీయ సమాజానికి తెలిసిందే. పాకిస్థాన్ నుంచి స్వేచ్ఛ పొందడంలో బంగ్లా సాగించిన పోరాటానికి భారత్ అండగా నిలిచిన విషయం చిరపరిచితం. ఆవిర్భావం నుంచి ఆ దేశానికి భారత్ అనేకవిధాలుగా అండగా నిలుస్తోంది. ఆ దేశ ప్రగతికి దోహదపడుతోంది. ఈశాన్య భారతంలో ఆ దేశంతో భారత్ వేల కిలోమీటర్ల సుదీర్ఘ సరిహద్దులను పంచుకుంటోంది. తాజాగా ఆ దేశం స్వాతంత్ర్యం సాధించి యాభయ్యేళ్లయిన సందర్భంగా ఇటీవల నిర్వహించిన ఉత్సవాలకు ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య గల సంబంధాలు మరింత బలోపేతం కావాలని ఇద్దరు ప్రధానులు నరేంద్రమోదీ, షేక్ హసీనా వాజెద్ మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. 'క్వాడ్' (క్యూ ఏ డీ- క్వాడ్రిలేటరల్ సెక్యూరిటీ డైలాగ్) కూటమి లో చేరవద్దంటూ బంగ్లాదేశ్ పై చైనా ఒత్తిడి తెస్తోంది. ఇందులో భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా సభ్యదేశాలు. క్వాడ్ లో చేరితే ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతింటాయంటూ బంగ్లాను చైనా రాయబారి లీజిమింగ్ నేరుగా హెచ్చరించడం గమనార్హం. అంతేకాక నాలుగు దేశాల చిన్న కూటమిలో చేరడం వల్ల బంగ్లాకు ఒరిగేదేమీ లేదని ఉచిత సలహాలివ్వడం విశేషం. ఇది పరోక్షంగా అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడమే అవుతుంది. ఆ దేశ సార్వభౌమాధికారాన్ని ప్రశ్నించడం తప్ప మరొకటి కాదు. ఒక దేశం ఏ కూటమిలో చేరాలి, ఏ కూటమిలో చేరకూడదన్నది పూర్తిగా దాని అంతర్గత విషయం. ఇలానే చేయాలని ఒత్తిడి చేయడం అంతర్జాతీయ దౌత్య పద్ధతులకు విరుద్ధమన్న సంగతి బీజింగ్ కు తెలియనిది కాదు. అయినా భారత్ వ్యతిరేకతను ప్రోది చేయాలన్న దురుద్దేశంతోనే చైనా నాయకత్వం పావులు కదుపుతుందన్నది చేదునిజం. బీజింగ్ హెచ్చరికలు అంతర్జాతీయంగా ప్రకంపనలు కలిగించాయి. బీజింగ్ హెచ్చరికలపై ఢాకా ఆచితూచి స్పందించింది. తమది స్వతంత్ర, సార్వభౌమత్వం గల దేశమని తమను ఎవరూ ప్రభావితం చేయలేరని బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి ఎ.కె. అబ్దుల్ మెమున్ దీటుగా స్పందించడం గమనార్హం. ఇండో పసిఫిక్ ప్రాంతంలో రవాణా, వాణిజ్య కార్యకలాపాలు స్వేచ్ఛగా, సాఫీగా జరిగేలా చూడటం క్వాడ్ కూటమి లక్ష్యం. క్వాడ్ చట్రంలో భాగంగా బంగ్లాదేశ్, శ్రీలంక, మయన్మార్, మాల్దీవులు తదితర దక్షిణాసియా దేశాల్లో భారత్, జపాన్ సంయుక్తంగా పలు అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టాయి. బంగ్లాదేశ్, మాల్దీవుల్లో రహదారులు, వంతెనలు, రైలు మార్గాలు, ఆస్పత్రుల నిర్మాణం వంటి మౌలిక వసతుల ప్రాజెక్టుల పనులను చేపడుతున్నాయి. కొవిడ్ కష్టకాలంలో బంగ్లాను భారత్ ఆదుకుంది. టీకాలను సరఫరా చేసి దన్నుగా నిలిచింది. 2010-17 మధ్య కాలంలో బంగ్లాకు భారత్ మూడు లైన్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ ఓ సీ) సదుపాయాలను కల్పించి ఆర్థికంగా ఆదుకుంది. చైనా ప్రారంభించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు బెల్ట్ రోడ్ ఇనిషియేటీవ్ (బీ ఆర్ ఐ) ప్రాజెక్టు లో బంగ్లా భాగస్వామి. ఆసియా, ఆఫ్రికా ఖండాలను కలుపుతుంది. భారత్ తో పోలిస్తే చైనానే బంగ్లాదేశ్ కు పెద్ద వాణిజ్య భాగస్వామి. బంగ్లాదేశ్ ఉత్పత్తుల్లో 97 శాతానికి చైనా మినహాయింపులు కల్పించింది. ఈ నేపథ్యంలో ఒక మిత్రదేశంగా బంగ్లాకు చైనా సలహాలు, సూచనలు ఇవ్వాలే తప్ప ఏకంగా హెచ్చరికలు జారీ చేయ డం అంతర్జాతీయ సంప్రదాయాలకు, దౌత్య విధానాలకు విరుద్ధం.

# అక్కరకు రాని విలేజ్ మాల్స్

ఒంగోలు, జూన్ 28, (న్యూస్ పల్స్)రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 6,500 చంద్రన్న విలేజ్ మాల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, వీటిని నిర్వహించే డీలర్లకు నెలకు రూ.10?15 వేల ఆదాయం కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మాల్ ఏర్పాటు వ్యయం, సరుకుల అమ్మకాల్లో ఇచ్చే కమీషనుపై చెప్పిన మాటలకు ఆచరణకు పొంతన లేకపోవడంతో నష్టానికి వ్యాపారం ఎలా చేస్తామంటూ, డీలర్లు సణుగుతున్నారు. పైలెట్ ప్రాజెక్టుగా 2017 డిసెంబరులో ఆరంభించినపుడు 2 నెలలపాటు డీలరుకు నూనెలపై 3.4 శాతం, ఇతర సరుకులపై 8 శాతం కమీషను ఇచ్చారు. ఇదేదో బాగుందనుకుంటూ రాష్ట్రమంతా డీలర్లు ముందుకొచ్చారు. మార్చి నుంచి ప్రారంభించిన విలేజ్‌మాల్స్‌కు పప్పులు, నూనెలపై ప్యాకెట్ల లెక్కన కిలోకు రూపాయి, ఇతర సరుకులపై 3.5 నుంచి 4 శాతం కమీషనునే ఇస్తున్నారు. డీలర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా 50 శాతం మార్జిను తగ్గించేశారు. దీనితో నెలలో రూ.2 లక్షల విలువైన సరుకులు అమ్మితే రూ.8 వేలు వస్తే, అన్‌లోడింగ్ చార్జీలు, అదనపు అద్దె, కరెంటు బిల్లు, సహాయకుడి వేతనం, పేపర్ రోల్స్ ఖర్చులు లెక్కించుకుంటే మిగిలేదేమీ ఉండడం లేదని డీలర్ల ఆవేద. మంత్రి చేసిన ప్రకటన వాస్తవరూపం దాల్చనేలేదు. నిజానికి 2017 డిసెంబరులో ఆరంభించిన ఈ పథకంలో ఇప్పటికి కేవలం 100 మాల్స్ మాత్రమే నడుస్తున్నాయి. మాల్‌లో అన్ని రకాల సరుకులను బయట మార్కెట్ కన్నా 5?10 శాతం తక్కువ ధరలతో విక్రయించేలా చూస్తామని చెప్పిన దానికి భిన్నంగా, నూనెలు మినహా నిత్యావసరాలు దాదాపుగా బయట మార్కెట్‌కన్నా ఎక్కువగా ఉండడంతో వినియోగదారుల ఆదరణ కోల్పోతున్నాయి. కందిపప్పు కిలో బయ ట మార్కెట్లో రూ.63కు విక్రయిస్తుంటే విలేజ్ మాల్స్‌లో రూ.69కు అమ్ముతున్నారు. ఈ లెక్కన అర కిలో ప్యాకెట్‌ను రూ.37కు ఇస్తున్నారు. అంటే రెండుసార్లుగా రెండు అరకిలోల కందిపప్పును కొనుగోలు చేసే పేద వినియోగదారుడు రూ.74 చెల్లించాల్సి వస్తోంది. సబ్బులు, రవ్వలు మినహా ఇతర సరకుల ధరలు మార్కెట్‌కు మించి రూ.5?12 శాతం హెచ్చుగా ఉ ంటున్నాయి. రేషను దుకాణాన్ని చంద్రన్న విలేజ్‌మాల్‌గా తీర్చిదిద్దడానికయే వ్యయంలో 25 శాతం డీలరు, 25 శాతం ప్రభుత్వం, మిగిలిన 50 శాతం రిలయన్స్ ఫ్యూచర్ కంపెనీ భరిస్తుందని చెప్పారు. డీలరు వాటాను ముద్ర రుణంగా ఇప్పిస్తామని నమ్మబలికారు. తర్వాత తన వాటా లేకుండా ప్రభుత్వం చేతులు దులుపుకొంది. దీంతో 50 శాతం ఖర్చును డీలర్లే భరించాల్సివచ్చింది. తీరా ఇప్పుడు చంద్రన్న బోర్డు, ర్యాక్‌లు మాత్రమే రిలయన్స్ సప్లయి చేస్తుందని, మిగిలిన ఖర్చంతా డీలరే భరించాలనీ, కావాలంటే ఆ మొత్తాన్ని రిలయన్స్ సంస్థ 8 శాతం వడ్డీకి సమకూరుస్తుందన్న ప్రచారం జరుగుతోంది. ఈ మార్పుపై డీలర్లకు ఎలాంటి సమాచారం లేదంటున్నారు.

# హెల్త్ ఎమర్జెన్సీని తలపిస్తున్న డాక్టర్లు


అనంతపురం, జూన్ 28, (న్యూస్ పల్స్)ఎమర్జెన్సీ కేసులు పెద్దాసుపత్రులను గుక్కతిప్పుకోనివ్వడం లేదు. ఏ ఆస్పత్రిలో చూసినా ఎమర్జెన్సీ వార్డులు కిటకిటలాడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా కేసులు నమోదు కావడం వైద్య వర్గాలనే విస్మయపరుస్తోంది. నెల తిరిగే సరికి ఒక్కో ఆస్పత్రిలో వేలల్లో ఎమర్జెన్సీ కేసులు నమోదు అవుతున్నాయి. రాష్ట్రంలోని పదకొండు బోధనాస్పత్రుల్లో సగటున గంటకు 140 మంది వరకూ అత్యవసర చికిత్సకు వస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర చికిత్సకు చేర్చిన పేషెంటుకు వైద్యం అందించక మునుపే మరో పేషెంటు వస్తుండటంతో వైద్యులు బెంబేలెత్తుతున్నారు. హెల్త్ ఎమర్జెన్సీని తలపిస్తున్న ఈ ఆస్పత్రుల్లో వైద్యులు, వైద్య పరికరాల కొరత తీవ్రంగా ఉంది. ఐసీయూ వార్డుల్లో పడకల సంఖ్య తక్కువగా ఉండడంతో బాధితులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు వెంటలేటర్ల కొరత కూడా తీవ్రంగా ఉంది. గుండెజబ్బుల బాధితులతో ఆస్పత్రులు కిటకిటలాడుతుండగా, కార్డియాలజీ స్పెషలిస్టుల కొరత బాధితులను కలవరపెడుతోంది. ఎమర్జెన్సీ కేసుల్లో ఎక్కువగా ప్రమాద కేసులే ఉంటున్నాయని వైద్యులు వెల్లడించారు. ఒక్క అనంతపురం జనరల్ ఆస్పత్రికి గత జనవరి నుంచి ఏప్రిల్ వరకు 850 మందికి పైగా వచ్చారు. తిరుపతి రుయా ఆస్పత్రిలో నాలుగు మాసాల్లో 130 మందికి పైనే నమోదయ్యారు. మరోవైపు గుండె సంబంధిత వ్యాధులతో వస్తున్న వారు అధిక సంఖ్యలో ఉంటున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రమాద బాధితుల నమోదులో తూర్పు గోదావరి జిల్లా మొదటి స్థానంలో ఉండగా, గుండె జబ్బుల బాధితుల నమోదులో అనంతపురం జిల్లా ప్రథమ స్థానంలో ఉంది. పురుగుల మందు లేదా మరేదైనా విషద్రావణం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ఎమర్జెన్సీ వార్డులకు

వస్తున్న వారి సంఖ్య కూడా ఇటీవలి కాలంలో బాగా పెరిగిందని వైద్యులు చెబుతున్నారు. క్షణాల్లో ప్రమాద స్థలానికి చేరుకుని బాధితుల ప్రాణాలను నిలిపే 108 అంబులెన్సులను ప్రస్తుతం ఆక్సిజన్ కొరత తీవ్రంగా వేధిస్తోంది. దీంతో అత్యవసర సమయాల్లో బాధితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా చోటుచేసుకుంటోంది. రాష్ట్రంలో 108 అంబులెన్సులు 438 ఉండగా, అందులో అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్టు(ఏఎల్ఎస్) వాహనాలు 120 మాత్రమే. మిగిలినవన్నీ బేసిక్ లైఫ్ సపోర్టు (బీఎల్ఎస్) వాహనాలే. వీటిల్లో డీఫ్రిబులేటర్, వెంటిలేటర్, ఆక్సిజన్ సిలిండర్ వంటి సదుపాయాలు ఉండవు.

# ముంచుకొస్తున్న వ్యాధులు

అనంతపురం, జూన్ 28, (న్యూస్ పల్స్)నైరుతి రుతుపవనాలతో వర్షాలు ప్రారంభమయ్యాయి. వేసవి కాలం వెళ్లి వానలు కురుస్తున్న నేపథ్యంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ తరుణంలో వ్యాధులు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు విజృంభించనున్నాయి. వైరల్ ఫీవర్స్‌తో పాటు మలేరియా, డెంగీ, స్వైన్ ఫ్లూ, పైలేరియా, గ్యాస్ట్రో ఎంటరైటిస్, టైఫాయిడ్ వంటి వాటికి గురయ్యే అవకాశాలున్నాయి. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా జ్వరాల బాధితులు పెరుగుతున్నారు. వీరితో పాటు శ్వాస కోశ సంబంధ వ్యాధులు, గొంతు సంబంధ వ్యాధుల బారిన జనం పడుతూ ఆస్పత్రుల్లో చేరుతున్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా మొత్తం 80 పిహెచ్‌సీలు, మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలోని వైద్య విభాగాల్లో ఇప్పటికే ప్రజలను చైతన్య పర్చే కార్యక్రమాలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంతో పాటు కరపత్రాల ద్వారా కూడా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రచారం చేపడుతోంది. ముఖ్యంగా పారిశుద్ధ్యం పాటించడంలోనూ, పరిశు భ్రమైన, కాచి వడబోసిన తాగునీటిని తాగడం, ఎక్కడా నీటిని నిల్వ ఉంచకుండా చూడటం, ఇళ్లలో కూడా అపరిశుభ్రత లేకుండా చూసుకోవడం, తొట్లలో, రిఫ్రిజిరేటర్లు వంటి వాటిలో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చని వైద్యాధికారులు, సిబ్బంది చెబుతున్నారు. ప్రజల్లో రోగాలు, వాటి వ్యాప్తి గురించి చైతన్యపరుస్తున్నామని, ముందస్తు జాగ్రత్తలతోనే వ్యాధులు నియంత్రణ సాధ్యమని వైద్య సిబ్బంది పేర్కొంటున్నారు. ఇళ్ల మధ్య చెత్తాచెదారాలు నిల్వ ఉంచడం, పశువుల పాకలు శుభ్రంగా ఉంచుకోక పోవడం, ఎరువు దిబ్బలు ఇళ్ల సమీపంలోనే వేసుకోవడం వంటి కారణాలతో దోమలు అధికంగా ఉత్పత్తయ్యే ప్రమాదని చెబుతున్నారు. జనం ముందస్తుజాగ్రత్తలు తీసుకుంటే రోగాల వ్యాప్తిని ముందస్తుగా అరికట్టవచ్చంటున్నారు. అంగన్‌వాడీ వర్కర్లు, సూపర్‌వైజర్లు, ఎ ఎన్ ఎంలు, పంచాయతీ సెక్రటరీల ద్వారా సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన కల్పిస్తున్నారు. మంగళవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పిహెచ్‌సిల్లోనూ వైద్య సిబ్బందితో సమావేశాలు నిర్వహించారు. కాగా విశాఖపట్నం మన్యం ప్రాంతం, రంపచోడవరం ఏరియాలో ఆంత్రాక్స్ బారిన పడి వరుస మరణాలు సంభవించిన నేపథ్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. హిందూపురం జిల్లా ఆస్పత్రిలో ప్రత్యేక వార్డులో వైద్యం చేశారు. గత అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. వ్యాధి లక్షణాలు కనిపించాయంటే తక్షణం ఐసొలేషన్ వార్డులను ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు, సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టామన్నారు. 5వేల జనాభా ఉన్న ఒక్కో హెల్త్ సబ్ సెంటర్‌కు రూ.10వేలు ఎఎన్ఎం ద్వారా నిధులు అందిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో నిధుల్ని వారే వెచ్చించాల్సి ఉందన్నారు

# ఖరీఫ్ పనులుకు అంతా సిద్ధం



కాకినాడ, జూన్ 28, (న్యూస్ పల్స్)గోదావరి నది ఆవాసిత ప్రాంతాల్లో స్థానికంగా కురిసిన వర్షాల వల్ల గోదావరి నది ఎర్రబడింది.. గోదావరి నదికి వరదల పోటు ఈ సీజన్‌లో ఇంకా ఎదురు కాలేదు. ధవళేశ్వరం బ్యారేజి వద్ద 10.50 అడుగుల నీటి మట్టం నమోదైంది. పాండ్ లెవెల్ 13.87 మీటర్లు స్థిరీకరించారు. మొత్తం మూడు డెల్టాలకు 11,400 క్యూసెక్కుల జలాలను విడుదల చేశారు. 17,785 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదైంది. భద్రాచలం వద్ద 8.2 అడుగులు నమోదైంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజి 175 గేట్లు మూసి వేశారు. సెంట్రల్ డెల్టాకు 2,000 క్యూసెక్కులు, ఈస్ట్రన్ డెల్టాకు 3,200, వెస్ట్రన్ డెల్టాకు 6,000 క్యూసెక్కుల జలాలను విడుదల చేస్తున్నారు. కుంట వద్ద నీటి మట్టం సోమవారం రాత్రికి 40 సెంటీ మీటర్ల చొప్పున పెరుగుదల కన్పించింది. స్థానికంగా కురిసిన వర్షాల వల్ల గోదావరి నదిలో నీరు ఎర్రబడింది. మరో రెండు మూడు రోజుల పాటు నీటి లభ్యత మరింత పెరిగే అవకాశం వుందని అంచనా వేస్తున్నారు. ఇదిలా వుండగా సీలేరు నుంచి కూడా జలాలు గోదావరి నదిలో కలుస్తున్నాయి. పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి గోదావరి జలాలను గత 19వ తేదీ నుంచి తోడుతున్నారు. దీంతో కృష్ణా డెల్టాలో కూడా ఖరీఫ్ పనులు ఊపందుకున్నాయి. అదే విధంగా గోదావరి జిల్లాల్లో ఖరీఫ్ పనులు వేగం పుంజుకున్నాయి. అయితే జిల్లాలో జూలై నెలాఖరుకల్లా నాట్లు పూర్తిచేయాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ చేపట్టారు. ఖరీఫ్‌కు అవసరమైన ఎరువులు కూడా సిద్ధంగా వున్నాయని చెబుతున్నారు. వాతావరణం అనుకూలించింది కాబట్టి సకాలంలో వ్యవసాయ పనులు పూర్తిచేసి నిర్దేశిత మూడు పంటల విధానానికి రైతులంతా సహకరించాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరుతున్నారు. అయితే జిల్లాలో కొన్ని కాల్వల పరిధిలోని శివారు ప్రాంతాలకు నీరు అందని వైనం కన్పిస్తోంది. సామర్లకోట కెనాల్ పరిధిలో ఈ పరిస్థితి అధికంగా కన్పిస్తోంది. దీనికి ప్రధాన కారణంగా అక్కడ పూడిక తీత, ఆధునీకరణ పనులు జరుగుతుండటం వల్ల నీరు అందని స్థితి కన్పిస్తోందంటున్నారు. దీంతో కొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. నీటిని కాల్వ సామర్థ్యం మేరకు విడుదల చేసినట్టు జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. వ్యవసాయ పనులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సకాలంలో నిర్దేశిత ఖరీఫ్ కార్యాచరణ పూర్తి చేయాలనే ముందస్తుగా నీటిని విడుదల చేశామని జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. ఏదేమైనప్పటికీ గోదావరి జిల్లాల్లో ఖరీఫ్ పనులు ఊపందుకోవడం, గోదావరి ఎర్రబడ్డంతో అంటే నీటి లభ్యత అధికం కావడంతో మెట్ట ప్రాంతంలో కూడా పనులు జోరుగా సాగుతున్నాయి.

## మంత్రాలయం లో సహాయక చర్యలు ముమ్మరం

కర్నూలు మంత్రాలయం లో సహాయక చర్యలు ముమ్మరం అయ్యాయి. ఆదివారం నాడు పడిప వర్షానికి మంత్రాలయం టౌన్ తడిసి ముద్దైయింది. నల్లవంక వాగు కు గండి పడటంతో వరదనీరు పొంగిపొర్లింది. బస్టాండ్ , కర్ణాటక గెస్ట్ హౌస్ , జిల్లా పరిషత్ హైస్కూల్ , పలు కాలనీలోకి వరదనీరు చేరింది. ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు వరద నీటిలో మునిగిపోయాయి. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఆదోని ఆర్డీవో వరద ప్రాంతాల్లో పర్యటించారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. బాధితులకు న్యాయం చేసామని హామీ ఇచ్చారు.

# సీరియస్ గా సీనియర్లు

విజయవాడ, జూన్ 28, (న్యూస్ పల్స్)ఏపీ సీఎం జగన్‌పై ఆ పార్టీ సీనియర్లు గుర్రుగా ఉన్నారు. చాలా మంది నేతలు.. సీఎం జగన్ వైఖరిపై విస్తు పోతున్నారు. "మేం ఎన్నో త్యాగాలు చేశాం. మాకు మిగిలింది ఏంటి?.. జెండాలు.. కర్రలేనా?" అని ఒకింత దూకుడుగానే మాట్లాడుతున్నారు. ఇటీవల కాలంలో జగన్.. పార్టీలు మారిన వారికి పదవులు ఇస్తున్నారు. గత ఎన్నికల తర్వాత ఇప్పటి వరకు టీడీపీ నుంచి వచ్చిన వారిలో నలుగురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చారు. డొక్కా మాణిక్య వరప్రసాద్, పోతుల సునీత, పండుల రవీంద్రబాబు తాజాగా తోట త్రిమూర్తులుకు జగన్ ఎమ్మెల్సీ ఇచ్చారు. అయితే.. వైసీపీలోనే ఉన్న సీనియర్లకుఅన్యాయం చేస్తున్నారనే వాదన కొన్నాళ్లుగా వినిపిస్తోంది. మేం ఎంతో కష్ట పడ్డాం. జగన్‌ను ముఖ్యమంత్రి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగాం. మేం పోటీ చేయాలను కున్న స్థానాలను కూడా జగన్ ఆదేశించారనే వదులుకున్నాం. కానీ, ఇప్పుడు మాకు మిగిలింది ఏమిటి? కనీసం మాకు ఎలాంటి గుర్తింపు కూడా లేదు. గతంలో టీడీపీ ప్రభుత్వం.. ఆయా నియోజకవర్గాల్లో ఓడిపోయిన నేతలకు కూడా నిధులు ఇచ్చారు. నియోజకవర్గాల నిధులు అందుబాటులో ఉంచారు. అయితే..వైసీపీలో మాత్రం ఆ పరిస్థితి లేకుండా పోయింది. ఇప్పుడు ప్రజల్లోకి ఎలా వెళ్లాలి? వచ్చే ఎన్నికల్లో ప్రజలను ఎలా కలవాలి ? అసలు మేం ఉ న్నామని జగన్ మరిచిపోయారా? లేక ఉద్దేశ పూర్వకంగానే చేస్తున్నారా? అనేది వీరు సంధిస్తున్న ప్రశ్నలు. విచిత్రం ఏంటంటే టీడీపీలో గెలిచి వైసీపీలోకి వచ్చిన ఎమ్మెల్యేలకు కూడా జగన్ బాగానే నిధులు ఇస్తున్నారట. ఆ నియోజకవర్గాల్లో వారు అడిగిన పనులకు వెంటనే నిధులు మంజూరు అయిపోతున్నాయి. వారి పనులు ఎక్కడా ఆగడం లేదు. కానీ వైసీపీ నుంచి రెండు, మూడు సార్లు గెలిచిన ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ లేని దుస్థితి. వారు ఎవరిని అయినా పదవులకు సిఫార్సు చేసినా దిక్కూ దివాణం ఉండడం లేదట. అయితే.. కొందరు మాత్రం సలహాదారులకు క్లోజ్‌గా ఉండేవారికే పదవులు దక్కుతున్నాయా ? అనేసందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే.. పదవులు పొందుతున్న వారంతా.. సలహాదారులకు క్లోజ్‌గా ఉన్నవారే కావడం గమనార్హం. అలాగే సలహాదారులకు క్లోజ్‌గా ఉన్న ఎమ్మెల్యేలకు కూడా పనులు బాగానే అవుతున్నాయట. ఏదేమైనా వైసీపీ కీలక నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నది వాస్తవం.

# శ్రీ లక్ష్మీకి మళ్లీ కష్టాలు

విజయవాడ, జూన్ 28, (న్యూస్ పల్స్)అత్యంత పిన్న వయసులోనే ఐఏఎస్ అయిన శ్రీలక్ష్మి కొన్నాళ్లపాటు వార్తల్లో ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుత సీఎం జగన్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లో ఆమె కూడా నిందితురాలుగా ఉన్నారు. దీంతో కొన్నాళ్లు.. జైలుకు కూడా వెళ్లివచ్చారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా.. దేశవ్యాప్తంగా కూడా శ్రీలక్ష్మి పేరు మార్మోగింది. అనంతరం.. ఆమె మళ్లీ.. ఇప్పుడు తాజాగా వార్తల్లోకి ఎక్కారు. కర్ణాటకకు చెందిన ఓబులాపురం గనుల కేసులో.. ఇప్పుడు ఆమె వ్యవహారం మళ్లీ చర్చకు వచ్చింది. ఓబులాపురం గనుల వ్యవహారానికి సంబంధించి గాలి జనార్ధన్‌రెడ్డి కొన్నాళ్లు జైల్లో ఉన్న విషయం తెలిసిందే. నిబంధనల మేరకు.. ఓబులాపురం గనులను తవ్వుకోవాల్సిన లీజుదారులు పరిధులు దాటి తవ్వకాలు జరిపారని. దీని వెనుక కీలక అధికారుల హస్తం ఉందని.. పైస్థాయిలో ఈ విషయంలో జోక్యం ఉందని.. వచ్చిన ఆరోపణల నేపథ్యంలో శ్రీలక్ష్మిని అరెస్టు చేసి.. జైలుకు తరలించారు. ఈ కేసులో.. మైనింగ్ లీజుదారుడు గాలి జనార్దన్‌రెడ్డి కూడా ఇప్పుడు బెయిల్‌పై ఉన్నారు. అయితే.. ఈ కేసును విచారించిన సీబీఐ.. శ్రీలక్ష్మిపైనా చార్జిషీట్లు నమోదు చేసింది. ఈ క్రమంలో సీబీఐ కోర్టు ఆరో నిందితురాలిగా ఉన్న శ్రీలక్ష్మికి సంబంధించిన పాత్రపై తుది తీర్పు ఇచ్చేందుకు రెడీ అయింది. దీంతో శ్రీలక్ష్మి తరఫున వాదనలు వినాలని నిర్ణయించుకుంది. కానీ, ఈలోగా ఆమె అసలు తనకు ఈ కేసుతో సంబంధం లేదని.. తన పేరును తొలగించాలని అభ్యర్థిస్తూ హైకోర్టుకు వెళ్లారు. అక్కడ విచారణ ఇంకా కొలిక్కిరాలేదు. అయితే.. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు సీబీఐకి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించడం.. సీబీఐ కూడా కౌంటర్ దాఖలు చేయడం తెలిసిందే. ఈలోగా రెండు సార్లు దీనిపై సీబీఐ కోర్టులో విచారణకు వచ్చింది. ఈ రెండు సార్లు కూడా శ్రీలక్ష్మి తరఫున ఎలాంటి వాదనలు వినిపించ లేదు. దీంతో సీబీఐ కోర్టు న్యాయ మూర్తి.. హైకోర్టులో ఈ కేసు విచారణపై ఎలాంటి స్టే ఇవ్వలేదు కనుక.. కొనసాగిస్తున్నట్టు తెలిపారు. అదే సమయంలో ఈ నెల 29న వాదనలు వినిపించకపోతే.. తుది తీర్పు వెలువరుస్తున్నామని కూడా హెచ్చరించడం గమనార్హం. సో.. మొత్తంగా చూస్తే.. శ్రీలక్ష్మి విషయం.. మరోసారి ఆసక్తిగా మారింది. హైకోర్టు కనుక ఈ కేసులో స్టే ఇవ్వకపోతే.. సీబీఐ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేస్తుందనేది ఉత్కంఠకు దారితీసింది. ఇదిలావుంటే.. జగన్ ప్రభుత్వం ఇటీవలే.. శ్రీలక్ష్మిని గ్రేడ్ మారుస్తూ.. ఇంటర్నల్ ప్రమోషన్ ఇచ్చిన విషయం తెలిసిందే.

# రైతుల కోసం అద్దెకు యంత్రాలు

ఏలూరు, జూన్ 28, (న్యూస్ పల్స్) రైతుకు సాగు వ్యయం తగ్గించేందుకు ప్రభుత్వం అద్దెకు ఆధునిక యంత్రాలు అందించే కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. వీటిల్లో ఎనిమిది రకాల యంత్రాలను అందుబాటులో ఉ ంచింది. జిల్లాలోని నాలుగు ప్రాంతాల్లో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిని రైతులు వినియోగించుకుని అద్దె చెల్లించాల్సి ఉంటుంది. బయట మార్కెట్లో ధరలతో పోల్చుకుంటే అద్దె చాలా తక్కువగా ఉంటుంది. నారుపోసిన దగ్గర్నుంచి కోత కోసేవరకు ఎకరానికి మొత్తం వ్యయం రూ. 8 వేలు అయ్యేలా ఈ యంత్రాలకు ధరలు నిర్ణయించార. జిల్లాలోని తాడేపల్లిగూడెం, చింతలపూడి, మార్టేరు, ఉండ్రాజవరంలలో ఈ అద్దెకిచ్చే కేంద్రాలను గతేడాది ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో రోటోవీటర్‌తో కలిపి ఉన్న రెండు ట్రాక్టర్లు, ఆరు వరసలు, నాలుగు వరసలు నాట్లు వేసే యంత్రం, ట్రేలు, వరికోత యంత్రం, కలుపుతీసే యంత్రం, నేల చదును చేసే యూనిట్, విత్తనాలు నాటే యంత్రం ఇలా రూ. కోటి విలువ చేసే వాటిని ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉంచారు. రైతులు వినియోగించడమే తరువాయి. కోరమాండల్ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వీటి నిర్వహణ బాధ్యత ఆ సంస్థ మార్కెటింగు ఆఫీసర్లు చూస్తున్నారు. రైతులు వీరిని సంప్రదిస్తే యంత్రాలను అద్దెకు ఇస్తారు. గత రబీసీజనులో ఈ నాలుగు ప్రాంతాల్లో పలువురు రైతులు వీటిని వినియోగించుకున్నారు. సాగు వ్యయం భారం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ కేంద్రాల్లో అందుబాటులో ఉండే యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా ఎకరంలో రూ. 8వేలు ఖర్చుతో సాగు సాగేలా ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం కూలీల భారం బాగా పెరిగిపోయింది. సమయానికి కూలీలు దొరక్క కాడి వదిలేసే పరిస్థితిలో రైతులు ఉన్నారు. ఈ పరిస్థితుల్లో యంత్రాల వినియోగం అవసరం ఉంది.

# అచ్చెన్నాయుడిపై వ్యతిరేకత

శ్రీకాకుళం, జూన్ 28, (న్యూస్ పల్స్)ప్రధాన ప్రతిపక్షం టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడిపై సొంత పార్టీలోనే వ్యతిరేకత వస్తోందా ? ఆయనపై గుసగుసలు పెరిగాయా ? అంటే.. ఔననే అంటున్నారు పరిశీలకులు. ముఖ్యంగా అచ్చెన్నాయుడు సొంత జిల్లా శ్రీకాకుళంలోనే ఈ తరహా వ్యాఖ్యలు? ఆయనపై గుసగుసలు పెరుగుతుండడం గమనార్హం. ప్రస్తుతం అచ్చెన్నాయుడు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కొందరు నేతలు కూడా దూరమవుతున్నారని తెలుస్తోంది. అదే సమయంలో కేడర్‌లోనూ అచ్చెన్నపై గతంలో ఉన్న ఆదరణ కనిపించడం లేదని తెలుస్తోంది.మరి దీనికి కారణం ఏంటి ? ఎందుకు అచ్చెన్నాయుడుపై ఇంత వ్యతిరేకత సైలెంట్‌గా పెరుగుతోంది ? అనేది ఆసక్తిగా మారింది. విషయంలోకి వెళ్తే.. 2019 ఎన్నికల్లో వైసీపీ గాలి వీచినా అచ్చెన్నాయుడు విషయం సాధించారు. ఈ విజయంలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు, సీనియర్లు ఎంతో కృషి చేశారు. అయితే.. తొలి ఏడాది తర్వాత అచ్చెన్నాయుడు వీరిని పట్టించుకోవడం మానేశారట. తమకు ఇప్పుడు కనీసం అందుబాటులో కూడా లేకుండా పోతున్నారని.. ఫోన్ చేసినా.. స్పందించడం లేదని క్షేత్రస్థాయిలో టీడీపీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇక, కరోనా సమయంలో అనేక ఇబ్బందులు పడుతున్న తమకు కనీసం ఏదో ఒక రూపంలో ఆదుకునేందుకు కూడా అచ్చెన్నాయుడు ప్రయత్నించ లేదని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో టీడీపీ వాళ్లు, అధికార పార్టీ వాళ్లు ఉన్నంతలో ఏదో ఒక కార్యక్రమం చేశారు. కానీ టెక్కలిలో అచ్చెన్నాయుడు కేడర్‌ను ఆదుకునే ప్రయత్నం చేయలేదు. ఆయన కేవలం తనపై ఉన్న కేసులపైనే దృష్టి పెడుతున్నారని అంటున్నారు. ఇటీవల అచ్చెన్నాయుడు ఒక కార్యక్రమానికి సంబంధించి ప్లాన్ చేసినప్పుడు కేవలం పది మంది మాత్రమే హాజరు కావడం వారిలో ఉన్న ఆవేదనకు అద్దం పడుతోందని అంటున్నారు పరిశీలకులు.వైసీపీ టెక్కలి

నియోజకవర్గంపై గట్టిగా ఫోకస్ చేసింది. అచ్చెన్నాయుడుకు బలమైన అనుచరులుగా ఉన్నవారిపై కేసులు, ఇతర అస్త్రాలను ప్రయోగిస్తోంది. వారు దారికి రాకపోతే రకరకాలుగా టార్గెట్ చేస్తోందని స్థానికంగా పార్టీ నేతలు వాపోతున్నారు. ఒకరిద్దరు పార్టీ మారినా కూడా చాలా మంది అచ్చెన్నాయుడు, టీడీపీపై అభిమానంతో పార్టీలోనే ఉ ంటున్నారు. తాము ఇన్ని కష్టాలు పడుతున్నా అచ్చెన్న మాత్రం స్థానిక నేతల కష్టాలను పట్టించుకోకపోవడం, వారు అధికార పార్టీ టార్గెట్లతో ఇబ్బందుల్లో ఉంటే ఇటువైపు చూడకపోవడంతో వారు అసహనంతోనే ఉన్నారు. అచ్చెన్నాయుడు టెక్కలి కేడర్ విషయంలో ఇలా వ్యవహరిస్తే ఆయనకు మొదటికే మోసం తప్పదేమో ? మొత్తంగా చూస్తే.. గతంలో ఉన్న ఆదరణ.. అచ్చెన్నకు తగ్గుతోందనేది వాస్తవం అంటున్నారు.

# హద్దులు దాటుతున్న నేతలు

కడప, జూన్ 28, (న్యూస్ పల్స్)ఎక్కడైనా ఒకే పార్టీ నేతలు ఎన్ని విభేదాలు ఉన్నా.. కూడా పార్టీకి.. ప్రభుత్వానికి పరువు పోకుండా కాపాడుకుంటారు. కానీ, వైసీపీలో మాత్రం దీనికి భిన్నమైన రాజకీయాలు సాగుతున్నాయి. ముఖ్యంగా రెండు ప్రధాన జిల్లాల్లో పార్టీ నేతలు హద్దులు దాటుతున్నారని.. ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని.. దీంతో పార్టీ సహా ప్రభుత్వ పరువు పోతోందని అంటున్నారు పరిశీలకులు. ఈ జిల్లాల్లో నెల్లూరు, ప్రకాశం జిల్లాల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ రెండు జిల్లాలు పార్టీకి కంచుకోటలే.నెల్లూరులో కొందరు నేతల డామినేషన్ ఎక్కువగా ఉందని.. కొన్నాళ్లుగా విమర్శలు వస్తున్న విషయం తెలిసిందే. నెల్లూరు ను క్లీన్ స్వీప్ చేసిన తర్వాత.. జిల్లా అభివృద్ధికి నేతలు పాటు పడతారని.. స్థానికంగా ఏర్పడిన అభిప్రాయాలు ఇప్పుడు ఎక్కడా కనిపించడం లేదు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఈ రెండేళ్లలో అభివృద్ధి విషయంలో నెల్లూరులో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదనేది వాస్తవం. అయినప్పటికీ.. ఎవరూ అభివృద్ధి విషయాన్ని ప్రస్తావించకపోవడం గమనార్హం. పైగా ఇక్కడ గెలిచిన నేతలు..ఒకరిపై ఒకరు పైచేయి సాధించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో జిల్లాలో వైసీపీ పరిస్థితి ఇబ్బందుల్లో పడింది.ఇక, ఇటీవల తెరమీదికి వచ్చిన ఆనందయ్య మందు విషయం.. వైసీపీ నేతల మధ్య ఉన్న విభేదాలను మరింత స్పష్టంగా చూపిందనేది కూడా వాస్తవం. ఇక జిల్లాలో మంత్రులు మంత్రులకు పొసగట్లేదు. ఎమ్మెల్యేలకు ఎమ్మెల్యేలకు, సీనియర్లకు, జూనియర్లకు మధ్య కూడా పెద్ద గ్యాప్ ఉంది. దీంతో ఇక్కడ పరిస్థితిని చక్కదిద్దేందుకు.. పార్టీ నేతలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు పరిశీలకులు. పరిస్థితి మారకపోతే ఈ విబేధాలే ఇక్కడ వైసీపీని సర్వనాశనం చేసే పరిస్థితే ఉందిఎంపీ వర్సెస్ మంత్రి, మంత్రి వర్సెస్ ఎమ్మెల్యేలు ఇలా.. ఒకరిపై ఒకరు పైచేయి సాధించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అధికార పార్టీని, ప్రభుత్వాన్ని కూడా ఇరకాటంలోకి నెడుతున్నాయి. అటు ఒంగోలు పార్లమెంటు పరిధిలోనే కాకుండా ఇటు బాపట్ల పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో పరిస్థితి మరీ ఘోరంగా ఉంది. చీరాల, పరుచూరు, అద్దంకిలో గ్రూపుల గోల మామూలుగా లేదు. ఇక్కడ ప్రతి నిత్యం పార్టీ నేతల మధ్య ఏదో ఒక వివాదం కామన్ అయిపోయింది. వైసీపీ నేతలు చేస్తున్న రాజకీయాలతో ఇక్కడ ఒకింత బలంగా ఉన్న టీడీపీ పుంజుకుంటోంది. జిల్లా వ్యాప్తంగా టీడీపీ పుంజుకుంటే.. వైసీపీ నేతలు వెనకబడే పరిస్థితి ఉత్పన్నం అవుతుందని అంటున్నారు పరిశీలకులు. ఇక, వైసీపీలో పెరుగుతున్న ఆధిపత్య రాజకీయాలను దగ్గరగా పరిశీలిస్తున్న టీడీపీ నేతలు.. వ్యూహాత్మకంగా ఎదిగేందుకు పావులు కదుపుతున్నారు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## క్షత్రియ సామాజికవర్గానికి టీటీడీ..?

తిరుమల, జూన్ 28, (న్యూస్ పల్స్)రుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి నియామకంపై జగన్ ఆలోచనలో పడినట్లు తెలిసింది. వైవీ సుబ్బారెడ్డినే ఛైర్మన్ గా నియమించాలను కుంటే స్పెసిఫైడ్ అథారిటీని నియమించరు. పాలకమండలి నియామకంలో కొంత కసరత్తు చేయడానికి సమయం తీసుకోవడానికే జగన్ స్పెసిఫైడ్ అథారిటీని నియమించారని పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి గడువు ఈ నెల 21వతేదీతో ముగిసింది.అయితే జగన్ వెంటనే పాలకమండలి నియామకం చేపట్టలేదు. ఈసారి పాలకమండలిలో మార్పులు చేర్పులు చేయాలని జగన్ భావిస్తున్నారని తెలుస్తోంది. వైవీ సుబ్బారెడ్డి స్థానంలో క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వారికి టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చే యోచనలో జగన్ ఉన్నారని చెబుతున్నారు. గతంలో వైఎస్ హయంలో కూడా కనుమూరి బాపిరాజు టీటీడీ ఛైర్మన్ గా వ్యవహరించారు. ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ పరిస్థితుల దృష్ట్యా క్షత్రియ సామాజికవర్గానికి టీటీడీ ఛైర్మన్ ఇవ్వాలని జగన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఇందుకోసం జగన్ కసరత్తులు చేస్తున్నారు. వైవీ సుబ్బారెడ్డి సంతృప్తి పడేలా మరో ముఖ్యమైన పదవిని ఇవ్వాలన్నది జగన్ ఆలోచన. ఇప్పటికే వైవీ సుబ్బారెడ్డితో ఈ విషయాన్ని చర్చించినట్లు తెలిసింది. రాజ్యసభ అయితే కొంతకాలం వెయిట్ చేయాల్సి ఉంటుందని కూడా వైవీ సుబ్బారెడ్డికి జగన్ చెప్పినట్లు సమాచారం. ఇక టీటీడీ పాలకమండలిలో సభ్యుల నియామకంపై జాతీయ స్థాయిలో కూడా వత్తిడి వస్తున్నట్లు తెలిసింది.కేంద్రంలో అధికార పార్టీలో ఉన్న పెద్దల నుంచి కొందరి పేర్లు సిఫార్సు చేసినట్లు సమాచారం. దీంతో టీటీడీ పాలకమండలి నియామకంపై జగన్ కసరత్తులు ప్రారంభించినట్లు తెలుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానంతో పాటు శ్రీశైలం దేవస్థానం, మరికొన్ని నామినేటెడ్ పోస్టులను కూడా జగన్ భర్తీ చేయాలని భావిస్తున్నారు. దీనిపై సీనియర్ నేతలతోనూ జగన్ సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# రేవంత్... బాహుబలవుతాడా



హైదరాబాద్, జూన్ 28, (న్యూస్ పల్స్)తెలంగాణ కాంగ్రెస్‌కు అసలు సిసలు బాహుబలి వచ్చారు. అంపశయ్యపై ఉన్న కాంగ్రెస్‌కు ఆక్సిజన్ ఇచ్చి కొత్త ఊపిరి అందించే సరైన నాయకుడు వచ్చారు. భూస్థాపితం అవ్వబోతున్న కాంగ్రెస్‌కు ఇక మంచి రోజులు రానున్నాయి. ఐసీయూలో చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న కాంగ్రెస్‌ను బ్రతికించగలిగే నాయకుడు రానే వచ్చారు. కాంగ్రెస్ ఇప్పటికైనా మంచి నిర్ణయం తీసుకుంది. సీఎం కేసీఆర్‌కు ఇక ముచ్చెమటలే' రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ప్రస్తుతం ప్రజానీకంలో, కాంగ్రెస్ శ్రేణుల్లో, సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చ ఇదే'సింహం రేవంత్ రెడ్డికి పీసీసీ చీఫ్‌గా అవకాశం ఇస్తూ కాంగ్రెస్ మంచి నిర్ణయం తీసకుంది. ఇక ఇప్పుడు పులులన్నీ సింహం రేవంత్‌కు భయపడాల్సిందే' అంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి సంచలన దర్శకుడు ఆర్జీవీ చేసిన ట్వీట్ ప్రస్తుతం బాగా వైరల్‌గా మారింది. రేవంత్ రెడ్డికి పీసీసీ పదవి ఇచ్చిన తర్వాత తనకు కాంగ్రెస్‌పై ఇష్టం కలుగుతుందని, సోనియా, రాహుల్ మంచి నిర్ణయం తీసుకున్నారని ఆర్జీవీ ప్రశంసలు కురిపించారు.ఒక్క ఆర్జీవీనే కాదు.. తెలంగాణలో చాలామంది అభిప్రాయం ప్రస్తుతం ఇలాగే ఉంది. తెలంగాణలో ఫైర్‌బ్రాండ్, కేసీఆర్‌ను ఢీకొట్టే నాయకుడు ఎవరంటే.. అందరికీ టక్కున గుర్తొచ్చే పేరు రేవంత్ రెడ్డి. మాస్ ఇమేజ్‌తో పాటు యూత్‌లో రేవంత్‌కు మంచి క్రేజ్ ఉంది. సోషల్ మీడియాలో కూడా రేవంత్ ఉన్న క్రేజ్ అంతా ఇంతా కాదు. రేవంత్ కాంగ్రెస్‌లో చేరినా.. ఇప్పటికీ టీడీపీ కార్యకర్తలు ఆయనను అభిమానిస్తున్నారంటే.. ఇతర పార్టీల్లో కూడా రేవంత్‌కు ఫాలోయింగ్ ఉన్నట్లు అర్థమవుతోంది.అలాంటి ఫాలోయింగ్ ఉన్న రేవంత్ రెడ్డికి తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు అప్పగించడంతో.. ఆ పార్టీ కార్యకర్తలు, అభిమానుల్లో ఉ త్సాహం ఉరకలు వేస్తోంది. ఆ పార్టీ శ్రేణుల్లో నయా జోష్ కనిపిస్తోంది. రేవంత్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు సంబురాల్లో మునిగిపోయారు. కాంగ్రెస్‌కు బాహుబలి వచ్చాడు. వచ్చే ఎన్నికల్లో అధికారం మాదే అని కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్నారు. అటు యూత్ లీడర్, మాస్ ఇమేజ్, మంచి వాగ్ధాటి, ప్రజా సమస్యలపై అవగాహన, పొలిటికల్‌గా సబ్జెట్ ఉన్న రేవంత్‌కు పగ్గాలు అప్పగించడం ఆ పార్టీకి ప్లస్‌గా మారనుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు.అయితే రేవంత్ ముందు ఎన్నో సవాళ్లు కనిపిస్తున్నాయి. అస్తవ్యస్థంగా తయారైన కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలందరినీ కలుపుకుని రేవంత్ ఎలా ముందుకెళ్తారు?. కాంగ్రెస్ బలహీనపడటంతో ఇతర పార్టీల్లోకి వెళ్లిన నేతలను మళ్లీ ఎలా తీసుకోస్తారు?..టీఆర్ఎస్‌కు బీజేపీ ప్రత్యామ్నాయంగా మారిన క్రమంలో కాంగ్రెస్‌ను కేసీఆర్‌కు బలమైన ప్రత్యర్థిగా ఎలా మారుస్తారు? అనేవి ఇప్పుడు ప్రశ్నార్ధకంగా మారాయి. మరి వీటన్నింటిని పరిష్కరించి బలహీనపడిన కాంగ్రెస్‌కు రేవంత్ కొత్త రక్తం అందిస్తారా?.. లేదా? అనేది వేచి చూడా

## తిరుపతిలో నిరుద్యోగుల అందోళన

తిరుపతి జాబ్ లెస్ క్యాలెండర్ వద్దని.. జాబ్ ఉన్న క్యాలెండర్ను విడుదల చేయాలని కోరుతూ తిరుపతిలో విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ జరిగింది. ఎంఆర్పల్లి సర్కిల్ నుంచి తిరుపతిలోని మంత్రి పెద్దిరెడ్డి ఇంటి వరకు విద్యార్థి సంఘాలు ర్యాలీ నిర్వహించాయి. ఒకానొక దశలో మంత్రి నివాసం ముట్టడికి విద్యార్థి సంఘాలు యత్నించాయి. దీంతో పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారు. జాబ్ క్యాలెండర్లో ఖాళీల సంఖ్య పెంచి నూతన జాబ్ క్యాలెండర్ని విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్త కార్యక్రమంలో తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఇంటిని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ సాధన కమిటీ సభ్యులు ముట్టడించారు.ప్రభుత్వ సంస్థల్లో 1.80లక్షలకు పైగా ఖాళీ పోస్టులుంటే కేవలం పదివేల జాబ్సు మాత్రమే క్యాలెండర్ ఇవ్వడంపై ఆందోళన వ్యక్తం చేశారు. పాదయాత్ర సమయంలో ప్రతి జనవరి నెలలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పిన జగన్మోహన్రెడ్డి రెండేళ్లు పూర్తై జనవరి దాటిపోయిన అన్ని పోస్టులతో కలిపి జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోవడంతో నిరుద్యోగుల్లో ఆందోళన నెలకొందన్నారు.తక్షణమే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

## తెలంగాణలో బలపడుతున్న బీజేపీ

తిరుమల తిరుమల.శ్రీవారిని తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదల మేరకు దర్శన ఏర్పాట్లు చేశారు టిటిడి అధికారులు అనంతరంతీర్థ ప్రసాదాలు అందజేశారు. కేసీఆర్ కట్టుకున్న ఇంటి స్తంభాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయని దర్శనం అనంతరం ఎమ్మెల్యే రాజాసింగ్ విమర్శించారు.కేసీఆర్ ప్రభుత్వం పెట్టె ఇబ్బందులు తట్టుకోలేక ఈటెల బీజేపి తీర్థం పుచ్చుకున్నారన్నారు. తెలంగాణలో బిజెపి చాలా బలపడుతుందని, హుజూరాబాద్ లో జరిగే ఎన్నికల్లో ఈటల రాజేంద్రదే గెలుపన్నారు.

## వివేకా హత్య కేసు వీడుతుందా

కడప, జూన్ 28, (న్యూస్ పల్స్)మాజీ ముఖ్యమంత్రి సోదరుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మిస్టరీ వీడుతుందా? రెండేళ్ల నుంచి అసలు హత్యకు గల కారణం? నిందితులెవరో తేల్చలేకపోవడం పట్ల విచారణ సంస్థల పనితీరుపైనే అనుమానం కలుగుతుంది. కొద్దోగోప్పో మనదేశంలో సీబీఐ పై నమ్మకం ఉంది. గత కొద్ది రోజులుగా సీబీఐ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో దర్యాప్తును వేగవంతం చేసింది. ఇప్పటికైనా హత్యకు కారణాలు, అసలు నిందితులెవరో తేలుతుందా? అన్నది చర్చనీయాంశంగా మారింది.వైఎస్ వివేకానందరెడ్డి రాజకీయ నేత. రాష్ట్ర వ్యాప్తంగా పేరున్న నేత. ఒక ప్రముఖ రాజకీయ కుటుంబం నేపథ్యమున్న వ్యక్తి. అలాంటి వ్యక్తి హత్యకు గురయితే ఇంతవరకూ నిందితులెవరో తేల్చలేకపోవడం మన విచారణ సంస్థల పనితీరుకు నిదర్శనమనే చెప్పాలి. ఈ హత్య విషయంలో తేల్చలేకపోతే ఇక సామన్యులు హత్యకు గురైతే పరిస్థితి ఏంటన్న ప్రశ్నలు ఉత్పన్న మవుతున్నాయి. వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి రెండేళ్లు కావస్తుంది.హత్యకు గురయినప్పుడు ఉన్న ప్రభుత్వం, ఆతర్వాత వచ్చిన ప్రభుత్వం రెండు స్పెషల్ ఇన్విస్టిగేషన్ టీం లను ఏర్పాటు చేశాయి. కానీ అవి ఏమీ తేల్చలేకపోయాయి. ఇప్పుడు సీబీఐ రంగంలోకి దిగింది. ఈ విచారణలో కొత్త కొత్త వ్యక్తుల పేర్లు బయటకు వస్తున్నాయి. వివేకా అనుచరుడు గంగిరెడ్డి దగ్గర నుంచి ఆయన డ్రైవర్ దస్తగిరి వరకూ మరోసారి విచారించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్యకు గురయ్యే ముందు నెల రోజుల ఫోన్ కాల్స్ ఆధారంగా విచారించారు.ఈ కేసులో కొత్త పేర్లు వస్తుండటంతో విచారణ ముగింపుదశకు చేరుకుంటుందంటున్నారు. వైఎస్ వివేకానందరెడ్డి జరిపిన ఆర్థిక లావాదేవీలు, సెటిల్ మెంట్ల వంటివి కూడా సీబీఐ అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. బెంగళూరులోని భూ వివాదాల విషయంపై కూడా ఆరాతీశారు. అయితే ఇప్పడిప్పడే సీబీఐ అధికారులు వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై ఒక కన్ క్లూజన్ రాకపోయినా కీలక ఆధారాలు మాత్రం లభించినట్లు తెలిసింది. త్వరలోనే హత్యకు గల కారణాలు, నిందితులెవరో సీబీఐ తేలుస్తుందని ఆశిద్దాం.

## అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ పదవీకాలం మరో ఏడాది పొడిగింపు



న్యూఢిల్లీ: అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్ పదవీకాలాన్ని మళ్లీ పొడిగించారు. బుధవారం ఆయన రిటైర్ కావాల్సి ఉంది. కానీ మరో ఏడాది పాటు అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్‌కు బాధ్యతల్ని పొడిగిస్తూ కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన వయసు 90 ఏళ్లు. జూన్ 2017లో మాజీ అటార్నీ జనరల్ ముఖుల్ రోహత్గీ వ్యక్తిగత కారణాలతో రిజైన చేసిన తర్వాత ఆ బాధ్యతలను వేణుగోపాల్‌కు అప్పగించారు. మూడేళ్ల పదవీకాలం కోసం జూలై 1, 2017లో ఆయన్ను నియమించారు. అయితే గత ఏడాది కూడా ఆయన పదవీకాలాన్ని ఏడాది పాటు పొడిగించారు. భారత దేశ 15వ అటార్నీ జనరల్‌గా ఏజీ వేణుగోపాల్ నియమితులైన విషయం తెలిసిందే. 2019లో మోదీ ప్రభుత్వం రెండవసారి గెలిచిన తర్వాత కూడా ఆయన ఆ పదవిలో కొనసాగుతున్నారు. మొరార్జీ దేశాయ్ ప్రభుత్వ హయాంలో అదనపు సొలిసిటర్ జనరల్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. కొత్త ఆదేశాల ప్రకారం.. వచ్చే ఏడాది జూన్ 30వ తేదీ వరకు కేకే వేణుగోపాల్ అటార్నీ జనరల్‌గా కొనసాగుతారు.

## తోట త్రిమూర్తులుకు వ్యతిరేకంగా దళితుల నిరసన

రాజోలు తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురులో 216 జాతీయ రహదారి పై దలితులు వినూత్న నిరసనకు దిగారు. దళితుల శిరోముండనం కేసులో ప్రధాన ముద్దాయి తోట త్రిమూర్తులు ని గవర్నర్ కోటాలో ఎమ్మల్సీ గా నియమించడం పట్ల తహశీల్దార్ కార్యాలయం వరకూ నిరసన ప్రదర్శన చేశారు. దళిత నాయకుడు నల్లి శ్రీనివాస్ గుండు కొట్టించుకుని, మెడలో ముంత, నడుముకి తాటాకు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. తక్షణమే తోట త్రిమూర్తులను బర్తరఫ్ చేయాలంటూ నినాదాలు చేశారు. తరువాత మామిడికుదురు తహశీల్దార్ సుజాత కి వినతిపత్రం అందజేశారు. గవర్నర్ కోటాలో గౌరవ ప్రదమైన వ్యక్తులను ఎమ్మెల్సీ లుగా నియమించేందుకు సిఫారసు చేయాల్సిన ప్రభుత్వం దళితులను శిరోముండనం చేసిన వ్యక్తి ని సిఫారసు చేయడం దారుణమని అన్నారు. దీనిపై దశల వారీగా ఉద్యమం తీవ్ర తరం చేయడంతో పాటు, న్యాయ పోరాటానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

## ట్రాన్స్ ఫారాలను టార్గెట్ చేస్తున్న అయిల్ దొంగలు

పరిగి రైతులు మామూలుగా చీడ పీడల బెడదతో భాదపడుతుంటారు.కానీ ఇక్కడ మాత్రం దొంగలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. చడి చప్పుడు కాకుండా నాలుగు నట్లు ఊడదీసి చాకచక్యంగా రైతులను,విద్యుత్ అధికారులను దొంగలు ఇబ్బందులపాలు చేస్తున్నారు. పొలాల వద్ద బోరు మోటార్ల కోసం ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ల లో ఆయిల్ దొంగిలిస్తూ ఎవరికి చిక్కకుండా చుక్కలు చూపిస్తున్నారు. వాయిస్:వికారాబాద్ జిల్లా పరిగి రైతులకు దొంగలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు.రైతుల పొలాల వద్ద మోటారు పంపుసెట్ల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ పై దొంగల కన్ను పడింది.అర్థరాత్రి సమయంలో ట్రాన్స్ఫార్మర్ నట్లు ఊడదీసి అందులో ఉన్న ఆయిల్ ను దొంగిలిస్తున్నారు.చడి చప్పుడు లేకుండా చాకచక్యంగా నాలుగు నట్లు ఊడదీసి ట్రాన్స్ఫార్మర్ లోకి పైపు వేసి ఆయిల్ లాగేస్తున్నారు.మరో చోటైతే ట్రాన్స్ఫార్మర్ ను దిమ్మె పై నుండి కిందకు తోసి అందులో ఉన్న రాగి వైర్లను,ఆయిల్ ను దొంగిలించారు.ఈ చోరీలు పరిగి మండలంలోని వివిధ గ్రామాల్లో నెల వ్యవధిలో మూడు చోట్ల జరిగింది. పరిగి మండలం సయ్యద్ పల్లిలో ఓకే ట్రాన్స్ఫార్మర్ లోని ఆయిల్ ను దొంగలు రెండు సార్లు దొంగిలించారు. పరిగి మండలం రంగంపల్లిలో ట్రాన్స్ఫార్మర్ నట్లు ఊడదీసి ఆయిల్ దొంగిలించారు. పరిగి మండలం రూప్ ఖాన్ పేట్ గ్రామ సమీపంలోని ఓ ట్రాన్స్ఫార్మర్ ను దిమ్మ పై నుండి కిందకు తోసి అందులో ఆయిల్, రాగి వైర్లను ఎత్తుకెళ్లారు. పూడురు మండలం కంకల్ గ్రామంలో వారం రోజుల క్రితం ఇదే ఘటన చోటుచేసుకుంది.ఈ దొంగల వ్యవహారంతో పరిగి రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. ఉ దయం బోరు మోటర్ ఆన్ చేసేందుకు వెళ్ళిన రైతులు ట్రాన్స్ఫార్మర్ దొంగతనాలు చూసి అవాక్కవుతున్నారు.ఒక్కో ట్రాన్స్ఫార్మర్ లో 30 - 35 లీటర్ల ఆయిల్ పడుతుందని,లీటర్ ఆయిల్ ధర 300/- వందల రూపాయలు ఉంటుందని విద్యుత్ అధికారులు తెలిపారు...విద్యుత్ వ్యవస్థపై మంచి అవగాహన ఉన్న వ్యక్తులే ఈ చోరిలకు పాల్పడుతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. రైతులతో పాటు తాము కూడా పోలీసులకు పిర్యాదు చేశామని పరిగి ఏఇ తెలిపారు.ఇలా వరుస దొంగ తనాలపై పరిగి పోలీసులు దృష్టి సారించారు.విద్యుత్ శాఖ అధికారుల సమన్వయంతో దొంగలను తొందరలో పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారు.

## టీడీపీ సర్పంచుల నిరసన

ఏలూరు పెదవేగి మండల టిడిపి సర్పంచ్ లు సోమవారం ఏలూరులో కలెక్టరేట్ కు తరలివచ్చారు. తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసారు. తమ మండలంలో అధికారులు, సచివాలయ ఉద్యోగులు ప్రోటోకాల్ పాటించడంలేదని ఫిర్యాదు చేసారు.

## ప్రశ్నిస్తే కేసులు నమోదు

విజయవాడ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. విజయవాడ పార్టీ కార్యాలయం నుంచి సోము వీర్రాజు, కన్నా, సునీల్ దేవధర్ తో పాటు పలువురు నేతలు పాల్గోన్నారు. జూమ్ ద్వారా వివిధ ప్రాంతాల నుంచి ఇతర నేతలు సమావేశంలో పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రచార ఆర్భాటం ఎక్కువ అయ్యింది. జాబ్ క్యాలెండర్ గురించి సీఎం ఏమి చెప్పారు...ఏమి చేస్తున్నారు. రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయాల్సి ఉంది. మద్యం పాలసీ ద్వారా ప్రజల నుంచి దోచుకుంటున్నారు. ఎక్సైజ్ ఆదాయం పై వైట్ పేపర్ ఇవ్వాలి. బెల్ట్ షాప్స్ బదులు...కిళ్ళీ షాప్స్ లో మద్యం దొరుకుతుంది. చంద్రబాబు హయాం లో ఇసుకలో దోపిడి జరిగినా ఉ చితం గా ఇచ్చారని అన్నారు. ఆళ్లగడ్డలో ఇసుక అక్రమాలపై ప్రశ్నిస్తే కేసులు పెట్టారని అన్నారు. తూర్పు గోదావరి లో ఉండే భద్రాద్రి రామలయాన్ని విభజనలో తెలంగాణకు ఇచ్చారు. నీటి పంపిణీలో రాష్ట్రం నష్టపోయే పరిస్థితి వచ్చింది. సాగునీటి వివాదాలపై ప్రభుత్వం అందరితో సమావేశం ఏర్పాటు చేయాలి. రిగేషన్ ప్రాజెక్ట్ లు, హక్కుల విషయం లో ప్రభుత్వం గట్టిగా నిలబడాలి. రాష్ట్రం లో మిల్లర్ల మాఫియా ను ప్రభుత్వం అదుపు చేయడం లేదు. ధాన్యానికి లేని ధర బియ్యానికి ఎందుకు వస్తుంది. భీమా పథకాన్ని కుదించారు...కేంద్రం డబ్బులు ఇచ్చే పథకాన్ని నిర్వీర్యం చేశారని అన్నారు.

## డిప్యూటీ సీఎం ఆళ్ల నాని ఇంటి ముట్టడికి విద్యార్థి సంఘాల యత్నం

ఏలూరు డిప్యూటీ సీఎం ఆళ్ల నాని ఇంటి ముట్టడికి విద్యార్థి సంఘాలు ప్రయత్నించాయి. వారిని పోలీసులు అడ్డుకున్నారు. దాంతో అందోళనకారులు ఆళ్ల నాని ఇంటి ముందు ధర్నాకు దిగారు. టీఎన్ ఎస్.ఎఫ్, పిడి.ఎస్.యు, ఏఐఎస్.ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్.ఎఫ్.ఐ సంఘాలు ఆందోళన చేపట్టాయి. జాబ్ లెస్ క్యాలెండర్ రద్దు చేసి, 2.30 లక్షల ఉద్యోగాల భర్తీ చేయాలని డిమాండ్ చేసారు. మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నిరుద్యోగుల ఆందోళనకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్నారు.

## సారా విక్రయాలు వద్దన్నందుకు గ్రామ వాలంటీర్‌పై దాడి



కృష్ణా: జిల్లాలోని నూజివీడు మండలం హనుమంతులగూడెం గ్రామంలో సారా విక్రయదారులు రెచ్చిపోయారు. గ్రామంలో సారా విక్రయాలు ఆపేయాలని చెప్పినందుకు ఏకంగా గ్రామ వాలంటీర్‌పైనే దాడికి దిగారు. వివరాల్లోకి వెళ్తే... సారా విక్రయదారులు హనుమంతులగూడెం గ్రామంలో సారా అమ్మకాలను సాగిస్తున్నారు. సారా అమ్మకాలను గమనించిన గ్రామ వాలంటీర్ ధీరపాల విజయ గ్రామంలో సారా విక్రయాలు నిలిపివేయాలని చెప్పారు.దీంతో సారా విక్రయదారులంతా ఏకమై గ్రామంలో విధులు నిర్వహిస్తున్న వాలంటీర్ విజయపై కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో ఆమెకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. తనపై దాడికి పాల్పడిన ఏడుగురు సారా అమ్మకందారులపై వాలంటీర్ విజయ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

# నిక్షిప్తంగా ఉన్న చమురు నిల్వలను వెలికితీయాలి

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె రామాంజనేయులు

డోన్ జూన్ 28, (న్యూస్ పల్స్) కర్నూలు జిల్లాలో క్రిష్ణగిరి మండలంలో నిక్షిప్తమై ఉన్న ముడి చమురు నిల్వలను వెలికితీసి పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు ప్రజలకు అందుబాటులో ఉంచే ప్రజలకు సౌకర్యం కల్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2017 సంవత్సరం అం లో ఏ రాష్ట్రంలో విశాఖపట్నం కృష్ణా ప్రకాశం కడప జిల్లాలతోపాటు కర్నూలు జిల్లాలో కేంద్ర ప్రభుత్వం తరఫున గ్లోబల్ ఎకోల జిన్ అనే సర్వే సంస్థ ద్వారా ఉపగ్రహం2డి సర్వేల ఆధారంగా చేసిన సర్వే ప్రకారం కర్నూలు జిల్లాలో క్రిష్ణగిరి మండలం, కంబలపాడు, అమకతడు, మాధారపురం గ్రామ పరిసరాల భూమిలో 2వేల అడుగుల లోతున విస్తారంగా 60 బిలియన్ బ్యారల్ ముడి చమురు నిల్వలు నిక్షిప్తమై ఉన్నాయని గ్యాస్ నిల్వలు కూడా ఉన్నాయని రిపోర్టును కేంద్ర ప్రభుత్వ సంస్థ ఓఎన్జీసీ తెలియజేయడం జరిగింది.4 సంవత్సరాలు గడిచినా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకపోవడం శోచనీయం ప్రస్తుతం దుబాయ్ యూఏఈ దేశాల నుండి దిగుమతి చేసుకుని పెట్రోలు లిటర్ ధర 105 రూపాయలు , డీజలు 98 రూపాయలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగాయి కాబట్టి మేము పెంచక తప్పదని సమాధానం ఇస్తున్నాయి మన దేశంలో రాష్ట్రంలో ముఖ్యంగా కర్నూలు జిల్లాలో నిక్షిప్తంగా అయి ఉన్న ముడిచమురు వెలికి తీయడం ద్వారా పది సంవత్సరాల కిందట ఉన్నా! రేట్ల కె ప్రజలకు అందించవచ్చు ప్రస్తుతం పెట్రోలు డీజిల్ గ్యాస్ సాధారణ ప్రజల నుండి అందరికీ నిత్యవసర అయినా నేపథ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిరోజు ధరలు పెంచి ప్రజలపై పెను భారం మోపుతూ అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలు రవాణా చార్జీలు పెరిగి ప్రజలపై పన్నుల భారం మోపే బదులు స్థానికంగా దొరికే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ను వెలికి తీసి ధరలు తగ్గించి ప్రజలకు సౌకర్యం కల్పించవచ్చు అందుకే తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఓఎన్జిసి ద్వారా తమ్ముడు వెలికితీసేందుకు చమురు శుద్ధి కర్మాగారం స్థాపించాలని ఆ ప్రాంతంలో నిక్షిప్తమై ఉన్న చమురు నిల్వల వివరాలు బయటపడే వరకు భూములు కొనుగోలు అమ్మకాల నిలిపివేయాలని రాష్ట్రంలో కర్నూలు జిల్లా కూడా దుబాయ్ ఆఫ్ ఇండియా గా మారెందు కు ఉన్న అవకాశాలను వినియోగించేందుకు 6 వేల కోట్ల బ్యారల్ ముడి చమురు పూర్తి గా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ చంద్రునిపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పూను కోలుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు . డోన్ ప్రాంతంలో ప్యాపిలి డోన్ బేతంచెర్ల క్రిష్ణగిరి వెల్దుర్తి ప్రాంతాల్లో కేంద్రంగా ఉన్న డోన్ పరిసరాలలో లభ్యమవుతున్న ఇసుక రు ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు అన్ని మండల కేంద్రాల్లో ఇసుక డంప్ లను ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులకు ప్రజలకు తక్కువ ధరకు సరఫరా చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఐ డోన్ నియెజకవర్గ కార్యదర్శి ఎన్.రంగ నాయుడు, విజ్ఞప్తి చేశారు గతంలో మార్కెట్ యార్డ్ నందు ఇసుక డంప్ ఏర్పాటు చేశారని అయితే ప్రస్తుతం అమలు కాకపోవడం వల్ల స్థానిక అధికార పార్టీకి చెందిన కొంత మంది ప్రజలకు అందుబాటులోకి లేకుండా చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి స్థానికంగా గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందుబాటులోకి తీసుకుని ద్వారా ప్రజలకు సౌకర్యం కల్పించాలని 30 వేల మందికి పైగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక అల్లాడుతున్నారు కార్మికులకు ఉపాధి కల్పించడేమే కాక. సొంత ఇంటి నిర్మాణం చేసుకునే సాధారణ మధ్యతరగతి ప్రజలకు కూడా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రాధాకృష్ణ, డోన్ పట్టణ కార్యదర్శి.నక్కి.శ్రీకాంత్, ప్రభాకర్, గౌండా బాష పాల్గొన్నారు

# రూ.2 కోట్ల 23 లక్షల పనులకు కౌన్సిల్ ఆమోదం

ఎమ్మిగనూరు జూన్ 28, (( విభారె) స్థానిక మున్సిపల్ సాధారణ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు మెజారిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. చైర్మన్ డా.రఘు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అంతకుముందు పట్టణంలో పలు వార్డు సమస్యలపై ఆయా కౌన్సిలర్లు అడుగగా సంబంధిత అధికారులు త్వరలోనే సమస్యలను పరిష్కారిస్తామని తెలిపారు.వైస్ ఛైర్మన్ నజీర్ అహ్మద్ 18 సం. వయసుపైబడిన వారికి వ్యాక్సినేషన్ వేయాలని కోరగా కమిషనర్ కృష్ణ త్వరలోనే వ్యాక్సినేషన్ డ్రైవ్ చేపడతామని అన్నారు.అనంతరం 16 అంశాలకు సంబంధించి ఎజెండా రూపొందించగా ప్రధానంగా పట్టణ ప్రగతి నిధుల నుంచి రూ.2కోట్ల 23 లక్షల విలువగల పనులు చేపట్టనున్నారు.ఇందులో 1,5,12,14,17,18,22,23,25,27,28,31 వార్డులు ఉన్నాయి.గవర్నమెంట్ ఆసుపత్రి ఎదురుగా ఉన్న 20 దుకాణాలకు గాను 17 దుకాణాల అధిక వేలం పాడిన వారికి కేటాయించేందకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఏ-9ం, ఇ-3, ఇ-11(ఖ.ఊ) మొత్తం 3 దుకాణాలకు వేలంపాటలో ఎవరు పాల్గొననందున వాయిదా వేశారు. కౌన్సిలర్‌లు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో కమిషనర్ కృష్ణ, డి.ఈ వెంకటేశ్వర్లు,రెవెన్యూ అధికారి మంజునాథ్, అసి స్టెంట్ ఇంజనీర్ ఓబులేషు,హౌసింగ్ ఏ.ఈ ప్రసాద్ తోపాటు టెక్నికల్ అధికారులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదల గృహనిర్మాణ పథకంపై దృష్టిపెట్టింది. వీలైనంత త్వరగా ఇళ్లను పూర్తి చేసి ప్రజలకు అందించాలనే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా వైయస్సార్ జగనన్న కాలనీల్లో వేగంగా ఇళ్ళ నిర్మాణాలు, కాలనీల్లో కల్పించనున్న మౌలిక సదుపాయాలపై సమగ్ర విషయాలను హౌసింగ్ ఏ.ఈ ప్రసాద్ తెలిపారు.

## ఎనికేపాడులో సునీల్ ధియోధర్

విజయవాడ జూన్ 28, (న్యూస్ పల్స్)విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడులో మొక్కలు నాటే కార్యక్రమాన్ని భాజపా రాష్ట్ర ఇన్చార్జ్ సునీల్ ధియోదర్ సోమవారం ప్రారంభించారు. పార్టీ నేతలతో కలిసి అయన మొక్కలు నాటారు. తొలుత స్థానికంగా పలువురు నేతలను అయన పరామర్శించారు. గన్నవరం నియోజకవర్గ పార్టీ కేడర్ ను ధియోదర్ ప్రశంసించారు

# ఇలా తల్లీ బిడ్డా క్షేమం



కరోనా గురించి భయాలు గర్భిణులకు ఎక్కువ. వ్యాక్సిన్ వేయించుకోవాలా, ప్రసవం వరకూ ఆగాలా? కృత్రిమ గర్భధారణ సురక్షితమేనా?... ఇలాంటి లెక్కలేనన్ని అనుమానాలు, అయోమయాలూ గర్భిణులను వేధిస్తూ ఉంటాయి. అయితే గర్భిణులు కరోనా గండాన్ని తేలికగా గట్టెక్కే వీలుంది అంటున్నారు గైనకాలజిస్టులు!గర్భిణులకు కరోనా సోకడం ప్రమాదకరం అనేది అపోహ. కరోనా సోకినంత మాత్రాన భయాందోళనలకు గురి కావలసిన అవసరం లేదు. మిగతా వారికి అనుసరించే చికిత్సా విధానమే గర్భిణులకూ వర్తిస్తుంది. కరోనా సోకిన గర్భిణుల్లో 80? మందిలో లక్షణాలు కనిపించవు. కొవిడ్ పాజిటివ్ రిపోర్ట్ వచ్చినా వీరిలో లక్షణాలు బయల్పడవు. మిగతా 20? మందిలో మోడరేట్, సివియర్ పరిస్థితి ఉండే వీలుంది. కేవలం 5? మంది గర్భిణులే అత్యంత తీవ్రమైన క్రిటికల్ దశకు చేరుకుంటూ ఉంటారు. అయితే కొవిడ్ సోకిన గర్భిణుల విషయంలో వారి జెస్టేషనల్ పీరియడ్‌ను పరిగణలోకి తీసుకుని చికిత్స కొనసాగించవలసి ఉంటుంది. ఫస్ట్ ట్రైమెస్టర్: మొదటి మూడు నెలల (ఫస్ట్ ట్రైమెస్టర్)లో లక్షణాలు బయల్పడని కొవిడ్ గర్భిణులకు ప్రత్యేక కొవిడ్ చికిత్స అవసరం ఉండదు. 14 రోజుల పాటు ఐసొలేషన్‌లో ఉంటే సరిపోతుంది. ఒకవేళ దగ్గు, జ్వరం లాంటివి మొదలైతే పారాసిటమాల్, దగ్గు మందులు తీసుకోవచ్చు. అయితే లక్షణాలు మరింత ముదిరి జ్వరం తగ్గకుండా పెరుగుతూ, ఆయాసం, కీళ్లనొప్పులు లాంటివి మొదలైతే లక్షణాల తీవ్రతను బట్టి, దశను అంచనా వేసి, అందుకు తగిన చికిత్స అందించవలసి ఉంటుంది. సెకండ్ ట్రైమెస్టర్: ఈ దశలో కూడా లక్షణాలు స్వల్పంగా ఉంటే కంగారు పడవలసిన అవసరం లేదు. కేవలం లక్షణాలు తీవ్రమై మోడరేట్‌గా మారినప్పుడు మాత్రమే కొవిడ్ చికిత్స అవసరం పడుతుంది. కొవిడ్ చికిత్సలో మధ్యస్థం (మోడరేట్) అనేది కీలక దశ. ఆరోగ్య పరిస్థితి ఈ దశ నుంచి దిగువకు దిగి రావచ్చు, మరింత తీవ్రమై సివియర్ దశకూ ఎదగవచ్చు. కాబట్టి ఈ దశలో ఉన్న గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తూ, చికిత్స అందించవలసి ఉంటుంది. మోడరేట్ దశకు చేరుకున్న వాళ్లు ఆస్పత్రిలో చేరవలసి రావచ్చు. సివియర్ లేదా క్రిటికల్ దశకు చేరుకున్నవాళ్లకు ఐసియు అడ్మిషన్ అవసరం అవుతుంది.థర్డ్ ట్రైమెస్టర్: మొదటి ట్రైమెస్టర్‌తో పోలిస్తే, చివరిదైన థర్డ్ ట్రైమెస్టర్ గర్భిణులకు రిస్క్ ఎక్కువ. వీరిలో ఇతరత్రా ఆరోగ్య సమస్యలు ఉన్నాయేమో గమనించుకోవాలి. బిఎమ్‌ఐ (బాడీ మాస్ ఇండెక్స్) ఎక్కువగా ఉన్నా, మధుమేహం, గర్భధారణతో తలెత్తే జెస్టేషనల్ డయాబెటిస్, హైపర్‌టెన్షన్, అనీమియా మొదలైన ఆరోగ్య సమస్యలు కలిగిన గర్భిణుల్లో కొవిడ్ ఇన్‌ఫెక్షన్ తీవ్రమై, లక్షణాలు కూడా తీవ్రరూపం దాలుస్తాయి. కాబట్టి ఈ కోవకు చెందిన వాళ్లను ఐసియులో

ఉంచి చికిత్స అందించవలసి ఉంటుంది. మధుమేహం ఉన్న గర్భిణులు ముందు నుంచీ మధుమేహం కలిగి ఉండి, గర్భం దాల్చిన వాళు ఉంటారు. గర్భం దాల్చిన తర్వాత మధుమేహం తలెత్తిన వారూ (జెస్టేషనల్ డయాబెటిస్) ఉంటారు. ముందు నుంచీ మధుమేహం కలిగి ఉన్న మహిళలు, మందులతో షుగర్‌ను అదుపులోకి తెచ్చుకుని, ఆ తర్వాతే గర్భధారణను ప్లాన్ చేసుకోవాలి. కొన్ని రిస్క్ ఫ్యాక్టర్ల ఆధారంగా కొందరు మహిళలకు గర్భం దాల్చిన తర్వాత మధుమేహం మొదలవుతుంది. ఏదైమైన్నప్పటికీ మధుమేహం అనేది కొమార్బిడ్ స్థితి కాబట్టి, ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలూ, సోకిన ఇన్‌ఫెక్షన్లు తీవ్రమయ్యే అవకాశాలు ఎక్కువ. కాబట్టి వీళ్లకు రిస్క్‌లూ ఎక్కువే. పైగా మధుమేహం కలిగిన గర్భిణులు ఊబకాయులుగా ఉంటారు. కొవిడ్ చికిత్సలో భాగంగా స్టిరాయిడ్లు ఇవ్వడం, వాటి మూలంగా రక్తంలో చక్కెర మోతాదులు అదుపు తప్పడం సహజం. కాబట్టి చికిత్స సమయంలో ఇచ్చే స్టిరాయిడ్లు, పెరుగుతున్న చక్కెర స్థాయిలను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ, పెరిగే చక్కెరకు తగ్గట్టు ఇన్సులిన్ మోతాదును పెంచుకుంటూ, కొవిడ్ చికిత్స కొనసాగించవలసి ఉంటుంది.

# శ్రీలంక టూర్‌కు బయలుదేరిన టీమిండియా

ముంబై: శిఖర్ ధావన్ నేతృత్వంలోని ఇండియన్ క్రికెట్ టీమ్ సోమవారం శ్రీలంక టూర్ కోసం వెళ్లింది. ఈ విషయాన్ని బీసీసీఐ తన ట్విటర్‌లో వెల్లడించింది. ఈ టూర్‌లో భాగంగా ఇండియా, శ్రీలంక 3 వన్డేలు, 3 టీ20ల్లో తలపడనున్నాయి. జులై 13 నుంచి ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ టీమ్‌కు రాహుల్ ద్రవిడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. కెప్టెన్ ధావన్‌తో కలిసి అతడు ఆదివారం మీడియాతో మాట్లాడాడు. టీ20 వరల్డ్‌కప్ ఈ ఏడాది చివర్లో ఉన్న నేపథ్యంలో ఈ టూర్‌లో సత్తా చాటాలని సంజు శాంసన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్‌లాంటి యువకులు భావిస్తున్నారు. వరల్డ్ కప్ టీమ్ వీరి లక్ష్యమైనా ముందు సిరీస్ గెలవడంపైనే దృష్టి సారించాలని కోచ్ ద్రవిడ్ చెప్పాడు.ఈ వన్డే, టీ20 సిరీస్‌లకు శిఖర్ ధావన్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. తొలిసారి వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ధావన్ భావిస్తున్నాడు. ఇండియన్ టీమ్‌కు కెప్టెన్‌గా వ్యవహరించడం గొప్ప గౌరవమని అతడు అన్నాడు.శ్రీలంక టూర్‌కు వెళ్లిన టీమ్ ఇదే: శిఖర్ ధావన్, పృథ్వీ షా, దేవ్‌దత్ పడిక్కల్, రుతురాజ్ గైక్వాడ్, సూర్యకుమార్ యాదవ్, మనీష్ పాండే, హార్దిక్ పాండ్యా, నితీష్ రాణా, ఇషాన్ కిషన్, సంజు శాంసన్, యజువేంద్ర చాహల్, రాహుల్ చహర్, కే గౌతమ్, కృనాల్ పాండ్యా, కుల్‌దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, భువనేశ్వర్‌కుమార్, దీపక్ చహర్, నవ్‌దీప్ సైనీ, చేతన్ సకారియా

# ‘బీస్ట్’ టైటిల్ పై వివాదం.. విజయ్ కు భాషాభిమానం లేదా..?





తమిళనాడు ప్రభుత్వం తమిళ భాషాభివృద్ధికి కృషి చేస్తుంది. దీని కోసం కేంద్రంతో అనేకసార్లు ఫైట్ చేసిన ఆ రాష్ట్ర ప్రభుత్వం.. ప్రభుత్వ కార్యాలయాలకు ఇతర సంస్థలకు తమిళ పేర్లు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటూ వస్తోంది. తమిళ భాషాభివృద్ధిలో భాగంగా కోలీవుడ్ లో రూపొందే సినిమాలకు తమిళ టైటిల్స్ పెడితే.. ఆ చిత్రాలకు ఎన్నో రాయితీలు కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో కోలీవుడ్ ఫిలిం మేకర్స్ అందరూ తమ సినిమాలకు ఎక్కువగా తమిళ టైటిల్ పెట్టడానికే మొగ్గుచూపుతుంటారు.గతంలో రజినీకాంత్ - శంకర్ కాంబోలో వచ్చిన ‘రోబో’ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసినా.. తమిళ వెర్షన్ కి మాత్రం “ఎంథిరన్” అనే టైటిల్ పెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు కోలీవుడ్ లో ఇంగ్లీష్ టైటిల్స్ సంస్కృతి మళ్ళీ ఊపందుకుంటోంది. కోలీవుడ్ స్టార్ హీరో ఇళయదళపతి విజయ్ ఈ ఏడాది సంక్రాంతికి “మాస్టర్” అనే ఇంగ్లీష్ టైటిల్ తో తెలుగు తమిళ హిందీ భాషల్లో సినిమాని విడుదల చేశారు. ఈ క్రమంలో తన లేటెస్ట్ మూవీకి కూడా “బీస్ట్” అనే ఇంగ్లీష్ టైటిల్ నే ఖరారు చేశారు.ఈ నేపథ్యంలో తమిళ భాషాభిమానులు విజయ్ సినిమాల టైటిల్స్ పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. వరుసగా రెండు సినిమాలకు ఆంగ్ల టైటిల్స్ పెట్టడంతో విజయ్ కు తమిళ భాష పై అభిమానం లేదా? అని ప్రశ్నిస్తున్నారు. విజయ్ తన 65వ చిత్రానికి ‘బీస్ట్’ అనే ఇంగ్లీష్ టైటిల్ పెట్టడంపై పలువురు రాజకీయ నేతలు.. భాషా పండితులు విమర్శలు చేస్తున్నారు. విజయ్ లాంటి అగ్ర హీరో భాషాభివృద్ధికి కృషి చేయకుండా ఇంగ్లీష్ టైటిల్స్ పెట్టడం ఏంటని వీసీకే వంటి పలు రాజకీయ పార్టీల నేతలు ప్రశ్నిస్తున్నారు. మరి ‘బీస్ట్’ టైటిల్ వివాదంపై విజయ్ ఎలా స్పందిస్తారో చూడాలి.

# సినిమాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో యంగ్ హీరోయిన్.. అదే కారణమా..??



సినిమా ఇండస్ట్రీ అంటేనే హిట్స్ ఫ్లాప్స్ అనే రెండు పదాలపై రన్ అవుతున్న విషయం తెలిసిందే. ఎవరి కెరీర్ ఎప్పుడు ఎలా ఉంటుందో.. ఎప్పుడు ఏ స్థితికి పడిపోతుందో ఎవరు చెప్పలేరు. కానీ ఇండస్ట్రీలో మాత్రం టాలెంట్ ఉంటేనే నెగ్గుకు రాగలుగుతాం అనేది మాత్రం ఖచ్చితంగా అర్థమవుతుంది. ఇండస్ట్రీ అన్నాక ఎంతోమంది వస్తుంటారు పోతుంటారు. కానీ సెటిల్ అయ్యేవారు మాత్రం కొందరే ఉంటారు. అందరికి సక్సెస్ రావాలంటే కష్టం. ఎందుకంటే సంవత్సరంలో తెరకెక్కే సినిమాల్లో హిట్స్ కేవలం 30% ఉండటం గమనార్హం. అంటే దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు. ఎంతమంది సక్సెస్ అవుతున్నారో.. ఎంతమంది ఫ్లాప్స్ ఫేస్ చేస్తున్నారో.అయితే అప్పుడప్పుడు ఇండస్ట్రీలో మంచి ఫ్యూచర్ ఉంటుందని అనుకున్న హీరోయిన్స్ ఒక్కసారిగా కనిపించకుండా పోతారు. అలాంటి హీరోయిన్స్ లో సీనియర్ సౌత్ హీరోయిన్ రాధా కూతురు కార్తీక ఒకరు. తెలుగులో జోష్ సినిమాతో కెరీర్ ప్రారంభించిన కార్తీక.. ఆ సినిమా ఫ్లాప్ అవ్వడంతో తమిళంలో అడుగుపెట్టింది. తమిళంలో కేవీ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన కో(రంగం) సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఒక్కసారిగా కో సినిమాతో కార్తీక వరుస ఆఫర్స్ తో బిజీ అయిపోయింది. కానీ ఆ తర్వాతే పెద్ద చిక్కు వచ్చిపడింది. వరుస ఫ్లాప్స్ పడేసరికి మలయాళం - కన్నడ భాషల్లో కూడా ప్రయత్నం చేసింది.ఆ ఇండస్ట్రీలలో కూడా అమ్మడికి అదృష్టం కలిసిరాలేదు. కార్తీక చివరిగా ‘వాడీల్’ అనే సినిమా చేసింది. రెండు మూడేళ్లుగా కార్తీకకు హిట్స్ ఫ్లాప్స్ విషయం పక్కనపెడితే అసలు అవకాశాలు రావడమే గగనం అయిపోయిందట. ఎలాగో అవకాశాలు లేవు కదా.. అని అమ్మడు తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంటున్నట్లు ఇండస్ట్రీ వర్గాలలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. అదేంటంటే.. సినిమాలకు ఇక గుడ్ బై చెప్పేసి తాను నిర్వహిస్తున్న హోటల్ బిజినెస్ చూసుకునే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. మరి సినిమాలకు గుడ్ బై చెప్పడానికి కార్తీక వయసేం పెద్దగా లేదు. కానీ ఆమె పర్సనల్ నిర్ణయం నిర్ణయం కాబట్టి ఎవరు ఏమి అనడానికి లేదు. సో ఒకవేళ నిజమైతే మాత్రం అవకాశాలు లేనప్పుడు కరెక్ట్ నిర్ణయమే అంటున్నాయి సినీవర్గాలు.

# పక్కా కమర్షియల్ బ్యూటీ ఆరేంజ్ సొగసుల్..!



దక్షిణాది చిత్రపరిశ్రమలో ట్రెండ్ మారుతున్నా కొద్దీ బ్యూటిఫుల్ హీరోయిన్స్ గ్లామర్ షోలకు అవధులు లేకుండా పోయాయి. ఇంతకాలం హద్దులు పెట్టుకొని బంధించిన అందాలన్నీ ఒక్కొక్కటిగా టైం చూసి బయట పెడుతున్నారు. సౌత్ ముద్దుగుమ్మలలో ముఖ్యంగా ఢిల్లీ బ్యూటీ రాశిఖన్నా ముందే ఉంటుంది. ఎందుకంటే ఈ వయ్యారి వచ్చింది దేశ రాజధాని నుండే అయినప్పటికీ కొల్లగొడుతుంది మాత్రం తెలుగు కుర్రగుండెలనే అని చెప్పాలి. అమ్మడు ఫిట్నెస్ కు ఎంత ప్రాధాన్యత ఇస్తుందో.. బ్యూటీ కేరింగ్ కూడా అంతే. మొదటి నుండి కూడా రాశి అందం తెలుగు కుర్రకారుకు విందులా ఆకట్టుకుంటుంది.డెబ్యూ మూవీ ఊహలు గుసగుసలాడే మొదలుకొని ఇప్పటివరకు ప్రతిసారి స్పెషల్ అట్రాక్షన్ గా నిలుస్తోంది. ప్రస్తుతం అమ్మడు ఓవైపు వరుసగా సినిమాలు చేస్తూనే మరోవైపు నెట్టింట అదిరే ఫోటోషూట్స్ తో సెగలు రేపుతోంది. లాక్డౌన్ లో లావుగా కనిపించిన సొగసరి.. వర్కౌట్స్ చేసి నాజూకుగా తయారయ్యింది. అమ్మడికి సోషల్ మీడియా వాడకం బాగా తెలుసు. అందుకే నాజూకు ఒంపుసొంపులను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి ఊరిస్తూ ఉంటుంది. తాజాగా రాశి సోషల్ మీడియాలో పలు క్రేజీ పిక్స్ పోస్ట్ చేసింది.ఆ ఫోటోలలో రాశిని చూస్తే.. చాలా స్టైలిష్ గా కనిపిస్తుంది. ట్రెండీ ఆరేంజ్ టి-షర్ట్ ధరించి అలా డిఫరెంట్ పోజులలో దర్శనమిచ్చింది. కానీ చూసేవారి కళ్లకు మాత్రం ఇంపుగా కనిపిస్తుంది. అసలే రాశికి ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువ. అలాంటప్పుడు ఫోటోలలో రాశులుగా పొదిగిన అందాలను చూస్తూ ఊరికే వదిలేయలేరుగా.. ఈ హాట్ హాట్ గ్లామర్ బ్యూటీకి ఫిదా అవుతున్నారు. ప్రస్తుతం వయ్యారి చేతిలో పలు తమిళ సినిమాలు ఉన్నాయి. అలాగే తెలుగులో థాంక్యూతో పాటు గోపీచంద్ సరసన పక్కా కమర్షియల్ అనే సినిమా చేస్తోంది. అలాగే త్వరలోనే బాలీవుడ్ వెబ్ సిరీస్ ప్రాజెక్ట్ తో ఓటిటి డెబ్యూ చేయబోతుంది.




EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190